ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

అక్షరం

తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

Your Ad Here.

ప్రకటనలకు ( అడ్వర్టైజ్‌మెంట్ ) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.

aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com



www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


## ప్రజా పాలనతో అభివృద్ధి లక్ష్యం

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన భట్టి విక్రమార్క
- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు
- అమరవీరుల కుటుంబాలకు ఘన సత్కారం

**ఖమ్మం, సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సమక్షంలో ఉప ముఖ్యమంత్రి పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.


FRIDAY 18TH SEPTEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 183 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం సెప్టెంబర్ 18, 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :183 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఏదులాపురం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం
- డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక సమస్యల పరిష్కారంపై దృష్టి
- పేదలకు స్థలాల పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశం
- రహదారుల విస్తరణ, సేవల మెరుగుదలకు చర్యలు
- మంత్రి పొంగులేటి

**ఖమ్మం, సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్**

పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలు, అభివృద్ధి అవసరాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను ప్రణాళికాబద్ధంగా అందించేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. సమావేశంలో స్థానికంగా ఎదురవుతున్న సమస్యలను మంత్రి అధికారులతో సమీక్షించారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, స్మశాన వాటికల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను



దశలవారీగా పరిష్కరించే కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పట్టణ అభివృద్ధిలో పరిశుభ్రత, మౌలిక సదుపాయాల మెరుగుదల కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి అర్హులైన నిరుపేదలకు ప్లాట్లు పంపిణీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. భూమిలేని కుటుంబాలకు గృహ స్థలాలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

## కోదాడ మెగా జాబ్‌మేళాకు విస్తృత ఏర్పాట్లు

- సూర్యాపేట కలెక్టరేట్‌లో ఏర్పాట్లపై మంత్రి సమీక్ష
- 300కు పైగా కంపెనీల భాగస్వామ్యం
- 3 వేలకుపైగా ఉద్యోగ అవకాశాల అంచనా
- యువత ఉపాధి లక్ష్యంగా మెగా జాబ్‌మేళ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట, సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్**

కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సూర్యాపేట కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్షించారు. జాబ్‌మేళా విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

☞ మిగతా 2 లో




## భారత్‌పై అమెరికా ఆంక్షల హెచ్చరిక

- రష్యా చమురు కొనుగోళ్లపై అమెరికా తీవ్ర అభ్యంతరం
- భారత్, చైనా వంటి దేశాలకు టారిఫ్‌ల ముప్పు
- కొత్త ఆంక్షల బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం
- జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటామని భారత స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్**

రష్యా నుంచి చమురు, సహజవాయువు దిగుమతులు కొనసాగిస్తున్న దేశాలపై అమెరికా ఒత్తిడిని మరింత పెంచింది. ముఖ్యంగా భారత్, చైనా వంటి దేశాలు రష్యా ఇంధనంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని అమెరికా ప్రభుత్వం హెచ్చరించింది. లేకపోతే అసాధారణమైన ఆర్థిక ఆంక్షలు, భారీ టారిఫ్‌లను ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో రష్యాపై ఒత్తిడి పెంచేందుకు అమెరికా ఈ చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. రష్యాపై కొత్త ఆంక్షల బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ద్వారా రష్యా ప్రభుత్వ అధికారులు, బ్యాంకులు, ఇంధన రంగ సంస్థలు, అలాగే ఆంక్షలను తప్పించుకునేందుకు ఉపయోగిస్తున్న రహస్య ట్యాంకర్ల వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. రష్యా నుంచి అధికంగా చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్న దేశాలపై వంద శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడికి ఈ చట్టం కల్పిస్తోంది.





## సెమికాన్ ఇండియా 2026కు మోదీ శ్రీకారం

- న్యూఢిల్లీలో సెమికాన్ ఇండియా 2026 ప్రారంభం
- సెమీకండక్టర్ రంగంలో స్వావలంబన లక్ష్యంగా అడుగులు
- దేశీయ సరఫరా వ్యవస్థ బలోపేతంపై దృష్టి
- కృత్రిమ మేధ మౌలిక వసతులకు ప్రాధాన్యం

02

## హైదరాబాద్ విమోచన చరిత్ర స్ఫూర్తి దాయకం: కిషన్ రెడ్డి

- అమరవీరుల త్యాగాలు మరువలేనివి
- సర్దార్ పటేల్ సేవలు చిరస్మరణీయం
- విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

02

## సాంబల్పూర్‌లో 51వ డాప్లర్ రాడార్ ప్రారంభం

- ఒడిశాలో కొత్త డాప్లర్ వాతావరణ రాడార్ ప్రారంభం
- మిషన్ మౌసమ్ కింద వాతావరణ అంచనాలకు బలోపేతం
- 2014లో 14 రాడార్ల నుంచి 51కు పెరిగిన నెట్‌వర్క్
- దేశవ్యాప్తంగా మరో 40 రాడార్ల ఏర్పాటు లక్ష్యం

02

# సామాజిక కార్యకర్త ముసుగులో ఆర్టిఐ పేరుతో బ్లాక్ మెయిల్


## కరీంనగర్ సీపీ ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రముఖుల విజ్ఞప్తి.

**కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:**

సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ– 2005) ను ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు సామాజిక కార్యకర్త ముసుగులో జమ్మికుంట పట్టణంలో అక్రమాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిపై పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, మేధావులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రతి విషయంలో ఆర్ టి ఐ.. పత్రాలతో బెదిరింపులు**

పవిత్రమైన ఆర్.టి.ఐ చట్టం ఉద్దేశం ప్రభుత్వంలో పారదర్శకత పెంచడమే. కానీ కొందరు పట్టణంలో రాజకీయ నాయకులను వ్యాపారవేత్తలను బెదిరిస్తూ దీనిని వ్యాపారంగా మార్చుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి చిన్న విషయంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్.టి.ఐ దరఖాస్తులు పెడుతూ, ఆ పత్రాలను సంపాదించి ప్రముఖ వ్యాపారవేత్తలను, బిల్డర్లను, పరిశ్రమల యజమానులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.“మా దగ్గర మీ వ్యాపారానికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయి, డబ్బులు ఇవ్వకపోతే బయట పెడతాం, పై అధికారులకు ఫిర్యాదు చేస్తాం“ అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.లిరాజకీయ నాయకులు మాట్లాడుతూ... “ఆర్టిఐ అనేది ప్రజల ఆయుధం, దానిని కొందరు బెదిరింపు ఆయుధంగా వాడుతున్నారు. ఇది చట్టాన్ని అపహాస్యం చేయడమే“ అని అన్నారు.వ్యాపారవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తూ... “అసలు మాకు సంబంధం లేని ఆర్టిఐ పత్రాలు చూపించి లక్షల్లో డిమాండ్ చేస్తున్నారు. భయంతో చాలామంది బయటకు




చెప్పుకోలేకపోతున్నారు“ అని తెలిపారు.మేధావులు స్పందిస్తూ... ఆర్టిఐ దుర్వినియోగం వల్ల నిజమైన సమాచారం కోరే వారికి కూడా చెడ్డపేరు వస్తోంది. ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆర్టిఐ ముసుగులో బ్లాక్ మెయిల్ చేసే ముఠాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి“ అని కోరారు. ఈ నేపథ్యంలో ఆర్టిఐ పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్న సామాజిక కార్యకర్తల పైన సీపీ ప్రత్యేక దర్యాప్తు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ ఛైర్మన్ పద్మ శ్రీకాంత్**

**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 17/ అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిప ల్ ఛైర్మన్ పద్మ శ్రీకాంత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జీవన్, స్థానిక వార్డు కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, అధికారు లు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

## సెమికాన్ ఇండియా 2026కు మోదీ శ్రీకారం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం న్యూఢిల్లీలో సెమికాన్ ఇండియా 2026 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు, పరిశ్రమల ప్రముఖులు, సాంకేతిక నిపుణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సెమీకండక్టర్ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతిని ప్రస్తావిస్తూ, దేశాన్ని ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. సాంకేతిక రంగ భవిష్యత్తును నిర్దేశించే వేదికగా సెమికాన్ ఇండియా నిలుస్తోందన్నారు. సెమికాన్ ఇండియా కార్యక్రమం 2022లో ప్రారంభమైనప్పటి నుంచి సాధించిన పురోగతిని మోదీ వివరించారు. ప్రారంభ దశలో విధానాల రూపకల్పనతో మొదలైన ప్రయాణం, అనంతరం ప్రాజెక్టుల ప్రణాళిక, ప్రయోగాత్మక ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు, ప్రస్తుతం వాణిజ్య ఉత్పత్తి దశకు చేరుకుందని చెప్పారు. దేశంలో సెమీకండక్టర్ తయారీకి అవసరమైన పునాదులు వేగంగా బలపడుతున్నాయని పేర్కొన్నారు. ఇది భారత సాంకేతిక సామర్థ్యానికి నిదర్శనమని అన్నారు. సెమీకండక్టర్ వ్యవస్థ నిర్మాణం అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. చిప్ రూపకల్పన, తయారీ పరికరాల అభివృద్ధి, పరీక్షా సామర్థ్యాల నిర్మాణం వంటి అంశాల్లో అనేక రంగాల సమన్వయం అవసరమని చెప్పారు. తక్కువ సమయంలో ఈ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు చేసిన కృషిని అభినందించారు. ఈ సహకారంతో భారత్ వేగంగా ముందుకు సాగుతోందన్నారు. దేశీయ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని మోదీ నొక్కి చెప్పారు. స్వతంత్రంగా చిప్ రూపకల్పన చేసే సంస్థలను ప్రోత్సహించడంతో పాటు మేధోసంపత్తి హక్కుల సృష్టికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ మార్కెట్‌లో భారత స్థానం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. సాంకేతిక స్వావలంబన సాధనలో ఇది కీలక అంశమన్నారు.

మొదటిపేజీ తరువాయి

## సాంబల్పూర్‌లో 51వ డాప్లర్ రాడార్ ప్రారంభం

**సాంబల్పూర్, సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్**

కేంద్ర విజ్ఞాన, సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ ఒడిశాలోని సాంబల్పూర్‌లో భారతదేశ 51వ డాప్లర్ వాతావరణ రాడార్‌ను గురువారం ప్రారంభించారు. దేశంలో వాతావరణ అంచనా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఇది కీలక అడుగుగా పేర్కొన్నారు. మిషన్ మౌసమ్ కార్యక్రమం ద్వారా వాతావరణ సంబంధిత ముందస్తు హెచ్చరికలు, ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ సామర్థ్యాలను మరింత మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు ఆధునిక సాంకేతికతను వినియోగించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.డాప్లర్ వాతావరణ రాడార్‌లు వర్షపాతం, తుఫానులు, ఉరుములు, మెరుపులు వంటి వాతావరణ పరిస్థితులను ఖచ్చితంగా అంచనా వేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సాంకేతికత ద్వారా ముందస్తు హెచ్చరికలు జారీ చేయడం సులభమవుతుందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా తీరప్రాంతాలు, వ్యవసాయ రంగం, విపత్తు నిర్వహణ సంస్థలకు ఈ సమాచారం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించడంలో ఇటువంటి వ్యవస్థలు కీలకమని వివరించారు. జితేంద్ర సింగ్ మాట్లాడుతూ 2014లో దేశవ్యాప్తంగా కేవలం 14 డాప్లర్ రాడార్‌లు మాత్రమే ఉండేవని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ సంఖ్య 51కు చేరుకుందని తెలిపారు. వాతావరణ సేవల ఆధునీకరణలో ఇది గణనీయమైన పురోగతి అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మరింత సమర్థవంతమైన వాతావరణ పర్యవేక్షణ వ్యవస్థను నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

మొదటిపేజీ తరువాయి

## కోదాడ మెగా జాబ్‌మేళాకు విస్తృత ఏర్పాట్లు

వివిధ రంగాలకు చెందిన సంస్థలు తమ అవసరాలకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నట్లు తెలిపారు. పరిశ్రమలు, సేవారంగం, సాంకేతిక, తయారీ రంగాలకు చెందిన కంపెనీలు హాజరుకానున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఇది మంచి అవకాశంగా నిలవనుందని తెలిపారు.జాబ్‌మేళా ద్వారా కనీసం 3 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగ అవకాశాలతో పాటు నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన మార్గదర్శకాలు కూడా అందించనున్నట్లు తెలిపారు. యువత ఉపాధి కల్పన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని స్పష్టం చేశారు. ఉద్యోగార్థుల నమోదు, ఇంటర్వ్యూల నిర్వహణ, కంపెనీలకు అవసరమైన సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. జాబ్‌మేళాకు వచ్చే అభ్యర్థులకు తాగునీరు, విశ్రాంతి, మార్గదర్శక కేంద్రాలు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 17/ అక్షరం న్యూస్**

మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో గురువారం మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు మువ్వన్నెల జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ ఈరోజు సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక గౌరవప్రదమైన రోజు ఎందుకంటే ఇదే రోజు 1948లో నిజాం పాలన నుండి విముక్తి పొందిన రోజు. ఈ విమోచనతో తెలంగాణ ప్రజలకు స్వరాజ్యం, ప్రజాస్వామ్యం మరియు స్వీయ పాలన సాధ్యమైనది. ఈ సందర్భంగా మీ అందరికీ హృదయపూర్వక “తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ“ శు భాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మనం ప్రతి ఏడూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నాం. ఇది మనకు ఒక గుర్తు – ప్రజలే పాలకులు అన్న సూత్రాన్ని గుర్తుచేసే రోజు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజల కోసం, ప్రజలతో పాటు పనిచేయాలన్న దృక్పథం. ఈరోజు మనం జాతీయ పతాకావిష్కరణను కూడా జరుపుకుంటున్నాం. ఇది మన దేశ స్వాతంత్రానికి ఏకత్వానికి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కి ప్రతీక. మనమందరం ఈ పథకాన్ని గౌరవిస్తూ, మన బాధ్యతలను గుర్తు చేసుకోవాలి. మందమర్రి మున్సిపాలిటీ తరఫున, నేను ప్రతి ఒక్కరిని ప్రజాపాలనలో చురుకుగా భాగస్వామ్యం కావాలని ఆహ్వానిస్తున్నాను. మన పట్టణ అభివృద్ధి, శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మంచినీటి సరఫరా, సురక్షిత వాతావరణం మరియు బలమైన పౌర సదుపాయాలు, పక్కా రోడ్లు వంటి మొదలగు రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సహకారంతో వీటిని విజయవంతంగా అమలు చేస్తున్నాం. మనమందరం కలిసి పనిచేస్తే మాత్రమే మందమర్రి పట్టణాన్ని ఒక ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దగలుగుతాం. చివరగా మనకు స్వేచ్ఛను అందించిన స్వాతంత్ర సమరయోధులను, తెలంగాణ విమోచన పోరాటంలో పాలుపంచుకున్న దీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారికి మా ప్రణామాలు అర్పిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సాయికిరణ్, రెవిన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మున్సిపల్ మేనేజర్ టి. రాజేశ్వరి, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఈ. వసంత్, సినియర్ అసిస్టేంట్లు ఏ. రాణి, ఈ. రాజెశ్వరి, హెల్త్ అసిస్టెంట్ ఎం. ఏ. సమీర్, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మెప్మా విభాగం ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ రఘురాం, మరియు 24 వార్డుల రిసోర్స్ పర్సన్స్ మెప్మా సిబ్బంది తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

## హైదరాబాద్ విమోచన చరిత్ర స్ఫూర్తిదాయకం: కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్**

హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన వేడుకల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై ప్రజలకు స్వేచ్ఛ, ప్రజాస్వామ్య పాలన లభించిన చారిత్రక ఘట్టమని అన్నారు. హైదరాబాద్ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని కిషన్ రెడ్డి తెలిపారు. రైతులు, యువకులు, మహిళలు సహా అనేక మంది స్వేచ్ఛ కోసం పోరాడి ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. వారి ధైర్యసాహసాలు నేటి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. దేశ సమగ్రత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ తీసుకున్న చారిత్రక నిర్ణయాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని కేంద్ర మంత్రి అన్నారు. ఆయన నాయకత్వంలోనే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమై జాతీయ సమైక్యత మరింత బలోపేతమైందని వివరించారు. దేశ ఐక్యత కోసం పటేల్ చేసిన సేవలను ప్రతి భారతీయుడు గుర్తుంచుకోవాలని సూచించారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, స్వేచ్ఛ కోసం పోరాడిన యోధుల త్యాగాలను స్మరించుకునే సందర్భంగా భావించాలని కిషన్ రెడ్డి అన్నారు. యువత చరిత్రను తెలుసుకుని దేశభక్తి, జాతీయత భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. అమరవీరుల ఆశయాలను కొనసాగించడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ అభివృద్ధి పథంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం ప్రతి పౌరుడి బాధ్యత అని కేంద్ర మంత్రి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా అమరవీరులందరికీ ఘన నివాళులు అర్పిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. వారి త్యాగాల స్ఫూర్తితో సమైక్య భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

మొదటిపేజీ తరువాయి

## భారత్‌పై అమెరికా ఆంక్షల హెచ్చరిక

అమెరికా కాంగ్రెస్‌లో ప్రముఖ నేత రిచర్డ్ బ్లూమెంటల్ మాట్లాడుతూ భారత్, చైనాలకు తమ సందేశం స్పష్టమని పేర్కొన్నారు. రష్యాపై ఆధారపడకుండా ఇతర దేశాల నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేయాలని సూచించారు. ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు తీసుకురావాలంటే రష్యాపై ఆర్థిక ఒత్తిడి పెరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కొత్త చట్టం ద్వారా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చర్చల బాట పట్టించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ‘లిండ్సే ఓ గ్రాహం సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్2026’ పేరుతో రూపొందించిన ఈ చట్టం అమెరికా ప్రతినిధుల సభలో మెజారిటీ మద్దతుతో ఆమోదం పొందింది. ప్రస్తుతం ఇది అధ్యక్షుడి ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. అయితే రష్యా గ్యాస్ దిగుమతులను గణనీయంగా తగ్గిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరిస్తున్న కొన్ని దేశాలకు మినహాయింపులు కల్పించే నిబంధనలు కూడా ఇందులో పొందుపరిచారు. అమెరికా హెచ్చరికలపై భారత ప్రభుత్వం స్పష్టమైన స్పందన ఇచ్చింది. దేశ ప్రజల ఇంధన భద్రతను కాపాడటం తమ మొదటి బాధ్యత అని పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వివిధ దేశాల నుంచి ఇంధన సరఫరాలను కొనసాగిస్తామని వెల్లడించింది. ఇలాంటి చర్యలు భారత్‌అమెరికా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఇప్పటికే వాషింగ్టన్‌కు తెలియజేసినట్లు పేర్కొంది. ఈ బిల్లుకు సంబంధించిన పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని భారత విదేశాంగ శాఖ తెలిపింది. దేశ వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలను రక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. భారీ జనాభా, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అవసరాల దృష్ట్యా సురక్షితమైన, సరసమైన, నమ్మకమైన ఇంధన సరఫరాలు అత్యంత కీలకమని భారత్ మరోసారి తన వైఖరిని పునరుద్ఘాటించింది.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.

**ఈసిఐఎల్ సంస్థ సిఎస్ఆర్ ద్వారా రూ.67.41 లక్షల విలువైన వైద్య పరికరాల అందజేత.**

**ఐసీయూ, నేత్ర, ఆర్థోపెడిక్ విభాగాలతో పాటు ఆసుపత్రి పరిశుభ్రతకు ఆధునిక పరికరాలు.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 17 / అక్షరం న్యూస్ -:

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కొత్తగూడెంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ , హైదరాబాద్ సంస్థ తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా రూ.67.41 లక్షల విలువైన ఆధునిక వైద్య, ఆసుపత్రి పరిశుభ్రత పరికరాలను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందజేసింది. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ సమక్షంలో ఈసిఐఎల్ అధికారులు ఈ పరికరాలను ఆసుపత్రి అధికారులకు అందజేశారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా అందజేసిన పరికరాల్లో ఐసీయూ సేవల కోసం 3-ఫంక్షన్ రిమోట్ ఆపరేటెడ్ ఫౌలర్ కాట్స్, నేత్ర వైద్య సేవల కోసం ఆప్తాల్మిక్ ఆపరేటింగ్ మైక్రోస్కోప్, ఫుట్ అడ్జస్ట్మెంట్ సదుపాయంతో కూడిన ఆప్తాల్మిక్ ఎలక్ట్రిక్ ఆపరేషన్ టేబుల్, ఆర్థోపెడిక్ డ్రిల్ యూనిట్ విత్ యాక్సెసరీస్, వాక్యూమ్ అసిస్టెడ్ క్లోజర్ మెషిన్ ఉన్నాయి. అదేవిధంగా ఆసుపత్రి పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు స్క్రబ్బింగ్ మెషిన్, కాంపాక్ట్ వాక్-బిహైండ్ స్వీపర్, హై-ప్రెజర్ వాషర్ వంటి పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ , సిఎస్ ఆర్ సంస్థల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రులకు అందుతున్న వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అందుబాటులోకి వచ్చిన ఆధునిక పరికరాలతో ఐసీయూ, నేత్ర, ఆర్థోపెడిక్ తదితర వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. రోగులకు సకాలంలో అవసరమైన వైద్యం అందేలా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఆసుపత్రి క్యాజువాలిటీ విభాగాన్ని సందర్శించి అక్కడి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యం కోసం వేచి ఉన్న ఓ రోగిని గమనించిన కలెక్టర్, ఎందుకు వేచి ఉన్నారు, సమస్య ఏమిటని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఓపీ సమయం ముగిసిన అనంతరం ఆసుపత్రికి వచ్చినందున వేచి ఉన్నట్లు రోగి తెలిపాడు. వెంటనే స్పందించిన కలెక్టర్, ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన అత్యవసర వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్య సిబ్బందిని ఆదేశించారు.





అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు తక్షణ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, వైద్య సేవల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అదేవిధంగా ఆసుపత్రి పరిశుభ్రతకు అందజేసిన పరికరాలను సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు, వైద్య విభాగాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని, రోగులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఈసిఐఎల్ సంస్థ తరపున డైరెక్టర్ (పర్సనల్) కన్నెన్ వి.ఏ.ఎస్., సీఎంఓ & ఇన్‌చార్జి డా. పి. వేణుబాబు, డిప్యూటీ మేనేజర్, సునీల్ కుమార్ జె., డిప్యూటీ మేనేజర్ (సివిల్) అనిల్ కుమార్ ఏ., ఇ సి ఓ ఏ అధ్యక్షులు పూర్ణచందర్ పి. ఫోటోగ్రఫీ అధికారి సాంబమూర్తి పాల్గొన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. రాధామోహన్, సి పి ఓ సునీత, ఆసుపత్రి సీనియర్ అధికారులు, వైద్యులు, నర్సింగ్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భూ వ్యవహారంలో ఆరోపణలు అబద్ధం

**- ఒంటరి మహిళనని వేధిస్తే ఊరుకోను.**

**- గాజుల నాగభూషణం ఆరోపణలను ఖండించిన బాధితులు**

పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 17 / అక్షరం న్యూస్ -:

గాజుల నాగభూషణం తమపై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని, కేవలం డబ్బుల కోసమే తమపై బురదజల్లుతూ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నాడని బాధిత రైతు అరపెల్లి శారదతో పాటు మధ్యవర్తులు దయ్యాల శివ, కుక్క కనకరాజు, కుమార్ ఖండించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. శారదకు చెందిన 10 గుంటల భూమి క్రయవిక్రయాల వ్యవహారంలో ఎలాంటి మోసం జరగలేదని, ఒప్పందం ప్రకారమే నగదు లావాదేవీలన్నీ పూర్తయ్యాయని స్పష్టం చేశారు. ఈ డీల్‌లో కుమార్ ఏజెంట్‌గా వ్యవహరించారని, రావలసిన కమిషన్‌ను కూడా నాగభూషణానికి ఇచ్చేశామని తెలిపారు. అసలు ఈ వ్యవహారంతో సంబంధం లేని కొలిపాక శ్రీనివాస్‌తో పాటు తమపై ఆరోపణలు చేయడం సరికాదని హితోపలికారు. ఒంటరి మహిళనైన తనను, తన భూమి వ్యవహారాన్ని మీడియా ముందుకు లాగి పరువు తీస్తున్నారని శారద ఆవేదన వ్యక్తం చేస్తూ, నాగభూషణం ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో కుక్క నరేందర్, కుక్క అశోక్,మొహరాజ్ పాల్గొన్నారు.




# మండల ప్రత్యేక అధికారిగా వి మల్లేష్ పదవి బాధ్యతలు

ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్

ఓదెల మండల ప్రత్యేక అధికారిగా జిల్లా అడిషనల్ డి ఆర్ డి ఓ అధికారి వి మల్లేష్ గురువారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతల స్వీకరించారు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారికి స్థానిక సర్పంచి సతీష్ కనికి రెడ్డి మరియు ఎంపీడీవో అనిల్ రెడ్డి ప్రత్యేక అధికారికి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు



# డీజేకు ఇచ్చిన అడ్వాన్స్ డబ్బులు తిరిగి ఇప్పించారు పోలీసులు

మద్నూర్ / సెప్టెంబర్ 17 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

డీజేకు అనుమతి లేదని పోలీసులు ప్రకటించడంతో ఆందోళన చెందిన గణేష్ మండలి నిర్వాహకులకు అండగా నిలిచారు మద్నూర్ ఎస్. ఐ. మోహన్ రెడ్డి . రెండు నెలల క్రితం డీజే కోసం ఇచ్చిన రూ.5 వేల అడ్వాన్స్‌ను పోలీసుల చొరవతో తిరిగి ఇప్పించడంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం మరేపల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఏకదంత గణేష్ మండలి నిర్వాహకులకు పోలీసులు సహకరించారు.మండలి నిర్వాహకులు శంకర్, శుభం రెండు నెలల క్రితం జుక్కల్ మండలం ఖండేబల్లూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి డీజే కోసం రూ.5 వేల అడ్వాన్స్ ఇచ్చారు. అయితే గణేష్ నిమజ్జనం సందర్భంగా డీజే ఏర్పాటు చేయవద్దని పోలీసులు సూచించడంతో నిర్వాహకులు డీజే కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు.దీంతో తాము ఇచ్చిన అడ్వాన్స్ డబ్బులను తిరిగి ఇప్పించాలని గణేష్ మండలి నిర్వాహకులు పోలీసులను ఆశ్రయించారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన మద్నూర్ ఎస్సై మోహన్ రెడ్డి, పోలీసు సిబ్బంది సహకారంతో డీజే కోసం అడ్వాన్స్ తీసుకున్న వ్యక్తులను పిలిపించి అవగాహన కల్పించారు.అనంతరం రూ.5 వేల అడ్వాన్స్ మొత్తాన్ని గణేష్ మండలి నిర్వాహకులకు తిరిగి ఇప్పించారు. దీంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్సై మోహన్ రెడ్డికి, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని ఎస్సై మోహన్ రెడ్డి నిర్వాహకులకు సూచించారు.



# పెద్ద టాక్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ

మద్నూర్ / సెప్టెంబర్ 17 (అక్షరం న్యూస్ కామారెడ్డి):

డోంగ్లీ మండలం పెద్ద టాక్లి గ్రామ పంచాయతిలో ప్రజా పాలన దినోత్సవం సర్పంచ్ అంజన్ బాయి జాతీయ జెండా ఎగురావేయడం జరిగింది. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ అంజన్ బాయి షూస్ పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాల విద్యార్థులకు షూస్ అందించడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రవేటు కంటే దిటుగా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటికీ వచ్చినాక పిల్లలకు తల్లిదండ్రులు కొంత సమయం తీసి వారికి హోమ్ వర్కు, పిల్లలు మంచిగా చదువే విధంగా వారికి ప్రోత్సాహం కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామ పంచాయతీ తరపున సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సర్పంచ్ అంజన్ బాయి, ఉప సర్పంచ్ జాకిర్ పటేల్, మెంబర్లు నాగనాథ్ పటేల్, అమృత గైక్వాడ్, , గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దినోత్సవం ఘనంగా.. అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

**పాల్గొన్న చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు**

భద్రాద్రికొత్తగూడెం / అశ్వారావుపేట / సెప్టెంబర్ 17 / అక్షరం న్యూస్

:తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### ఉద్యమకారుల సేవలను స్మరించుకుంటూ..

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. రాష్ట్ర సాధనలో వారి పాత్రను కొనియాడుతూ, ప్రజాస్వామ్య విలువలు, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన ప్రాధాన్యతపై పలువురు మాట్లాడారు.

### అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

### పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం కార్యాలయ ప్రాంగణంలో వేడుకలు కొనసాగాయి.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 17: అక్షరం న్యూస్:

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, డీఎస్పీలు ప్రసన్నకుమార్, రవి, సీఐలు వెంకటయ్య, రామారావు, లక్ష్మీనారాయణ, మగ్దూం అలీ, ప్రవీణ్‌కుమార్, నారాయణరాజు, జానయ్య, రాజశేఖర్‌తో పాటు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్

విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ఓదెల మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సీతారామాలయంలో నాగవె ల్లి సందీప్ చార్యులు ప్రత్యేక పూజలతో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు . దైవిక వాస్తుశిల్పి అయిన భగవాన్ విశ్వకర్మ గౌరవార్థం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.విశ్వకర్మ జయంతి విశిష్టత , ప్రాముఖ్యతసృష్టికర్తగా పూజ: హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మను సకల కళలకు ఆదిదేవునిగా, ప్రపంచ సృష్టికర్తగా భావిస్తారు. . పనిముట్ల పూజ: ఇంజనీర్లు, ఆర్కిటెక్టు, మెకానిక్లు, ఫ్యాక్టరీ కార్మికులు, చేతివృత్తుల వారు తమ పనిముట్లు, యంత్రాలను శుభ్రం చేసి ప్రత్యేకంగా పూజిస్తారు. కార్యక్రమానంతరం బ్రాహ్మండ్లపల్లి జయ భీమయ్య ఆధ్వర్యంలో అన్న ప్రసాదన కార్యక్రమం నిర్వహించినారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..



# కోదాడలో కొలువుల జాతర

## నిరుద్యోగుల కష్టాలు నాకు స్వయంగా అనుభవమే: మంత్రి ఉత్తమ్

## కోదాడ మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి...

**సూర్యాపేట, సెప్టెంబర్ 17: అక్షరం న్యూస్:**

ఈ నెల 19న కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూర్యాపేటలో మీడియాతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంత యువతకు ప్రముఖ కంపెనీలతో నేరుగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాను విద్యార్థిగా ఉన్న రోజుల్లో నిరుద్యోగుల కష్టాలను స్వయంగా అనుభవించానని మంత్రి తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.సుమారు 300 కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొననున్నాయని, వేలాది ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రముఖ కంపెనీలతో పాటు వివిధ రంగాలకు చెందిన సంస్థలు నియామక ప్రక్రియలో పాల్గొంటాయని చెప్పారు. జిల్లాలోని కంపెనీలు స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలని సూచించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్‌మేళాకు పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. ఉద్యోగాల కోసం వచ్చే యువతకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నమోదు, ఇంటర్వ్యూలు, పార్కింగ్, తాగునీరు, భద్రత తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో ముందుగా నమోదు



చేసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి నిరుద్యోగ యువతీ యువకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. కోదాడలోని సెయింట్ జోసెఫ్ సీసీఆర్ విద్యానిలయంలో సెప్టెంబర్ 19న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు అధికారిక జాబ్‌మేళా వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు.

## మాధన్ హిప్పర్గా గ్రామంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**మద్నూర్ / సెప్టెంబర్ 17 (అక్షరం న్యూస్ కామారెడ్డి):**

డోంగ్లీ మండలం మాధన్ హిప్పర్గా గ్రామంలో ప్రజా పాలన దినోత్సవాన్ని గ్రామ పంచాయతీ జాతీయ జెండా సర్పంచ్ బాచవార్ లక్ష్మణ్ ఎగురావేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ బాచవార్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పవన్, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా పాలన, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ లక్ష్మణ్ సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు పంచాయతీ పాలకవర్గం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## సన్‌షైన్ స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కాంతారావు

**మద్నూర్ / సెప్టెంబర్ 17 ( అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

జుక్కల్ మండలం హంగర్గ క్రాస్‌రోడ్ వద్ద ఉన్న సన్‌షైన్ ప్రైవేట్ పాఠశాలను జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, క్రమశిక్షణ, పాఠశాల కార్యకలాపాలను పరిశీలించారు. మారుమూల ప్రాంతంలో పాఠశాలను స్థాపించి, అర్హత కలిగిన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం విద్యార్థులతో ఎమ్మెల్యే ముచ్చటించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సన్‌షైన్ పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావును మరియు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పాఠశాల కరెస్పాండెంట్ శివకుమార్, ప్రిన్సిపాల్ అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కొడ్చిరా గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ

**మద్నూర్ / సెప్టెంబర్ 17 (అక్షరం న్యూస్ కామారెడ్డి):**

మద్నూర్ మండలంలోని కొడ్చిరా గ్రామంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సార్ ) ప్రక్రియను తహసీల్దార్ ఎం.డి. ముజీబ్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో (బి.యల్.ఓ.) లు సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు (బి.యల్.ఓ.లు ), రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని ఓటర్ల వివరాల పరిశీలన, నమోదు ప్రక్రియలో సహకరించారు.ఎన్నికల జాబితా మరింత స్పష్టంగా, ఖచ్చితంగా, నవీకరించబడేలా చేయడం సార్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశ్యంగా ఎన్నికల సంఘం పేర్కొంది. అర్హులైన పౌరులు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అనర్హులైన లేదా డూప్లికేట్ నమోదులను గుర్తించడం, మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను సరిచేయడం వంటి అంశాలు ఈ ప్రక్రియలో పరిశీలించబడతతాయి.గ్రామస్థాయిలో (బి.యల్.ఓ.) లు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించడం, అవసరమైన ఫారాలను అందించడం, వివరాల్లో మార్పులు లేదా సవరణలు ఉంటే వాటిని నమోదు చేయడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం (బి.యల్.ఓ.) లు ఇంటింటి పరిశీలన ద్వారా ఓటర్ల వివరాల ధృవీకరణలో కీలక పాత్ర పోషిస్తారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎం.డి. ముజీబ్, (బి.యల్.ఓ) లు సూపర్వైజర్లు, , రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో ప్రక్రియను నిర్వహించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన సవరణలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఓటరు నమోదు, వివరాల సవరణ లేదా ఇతర ఎన్నికల సేవలకు ఎన్నికల సంఘం అధికారిక పోర్టల్‌లో కూడా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.



## విశ్వకర్మ మద్నూర్ మండల నూతన కమిటీ ఏర్పాటు

**మద్నూర్ / సెప్టెంబర్ 17 (అక్షరం న్యూస్ కామారెడ్డి):**

విశ్వకర్మ సంఘం మద్నూర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. విశ్వకర్మ సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి నూతన కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఆకాంక్షించారు.నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా భుజంగ్ చారి, ఉపాధ్యక్షులుగా అనిల్, బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా ఈరన్న, సహాయ కార్యదర్శులుగా శ్రీహరి, సంగ్రామ్, కోశాధికారిగా విఠల్ ఎంపికయ్యారు. కమిటీ సభ్యులుగా గంగారం, హన్మండ్లు, మారుతి, గణేష్, రాములు తదితరులను నియమించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సంఘం ఐక్యతను కాపాడుతూ విశ్వకర్మ సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ రాష్ట్ర కార్యదర్శి నర్సింలు చారి, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ చారి, రఘు, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపి, వారి ఆధ్వర్యంలో మండలంలో విశ్వకర్మ సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించా



## పేద విద్యార్థికి అండగా నిలిచిన మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు

**కరీంనగర్/హుజూరాబాద్/సెప్టెంబర్ 17/అక్షర న్యూస్:**

ఆర్థిక ఇబ్బందులు విద్యకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ఆర్థిక పరిస్థితుల కారణంగా ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితిలో ఉన్న కుటుంబం లక్ష్మి కుమారుడు చదువులో ప్రతిభ కనబరుస్తూ 10వ తరగతిలో 9.7 జిపిఏ, ఇంటర్‌లో 970/1000 మార్కులు సాధించాడు. ఇటీవల జరిగిన నీట్ యూజీ 2026లో 499/720 మార్కులతో ఎయిర్ 91372, ఎస్సీ కేటగిరీలో 3730 ర్యాంక్ సాధించి ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు పొందే అవకాశం లభించింది.అయితే ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో వైద్య విద్యను కొనసాగించడం కష్టంగా మారిన విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని మనోజ్ రావు స్పందించారు. విద్యార్థి చదువుకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ముందుకొచ్చి, మాస్ (ఎం ఏ ఎస్ ఎస్) సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మాస్ సంస్థ ద్వారా విద్యార్థికి రూ.20,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రతిభ ఉన్న విద్యార్థికి ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదు. ఒక విద్యార్థి భవిష్యత్తుకు చేయూతనివ్వడం సమాజం పట్ల మన బాధ్యత" అనే స్ఫూర్తితో సహాయం అందించినట్లు తెలిపారు. విద్యార్థికి అండగా నిలిచిన మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని మనోజ్ రావు, మాస్ సంస్థకు పలువురు అభినందనలు తెలిపారు.



## ప్రజా పాలన దినోత్సవం

**హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:-**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. నాయబ్ తహశీల్దార్ సూర్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యాన్ని వివరించారు.కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు బి. శ్రీధర్, ఎన్. రాజు, ధరణి ఆపరేటర్ సాయి, జీపీవోలు సంపత్, అనూష, జ్యోతితో పాటు రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ లో గురువారం హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు విద్యార్థులకు వ్యా సరచన, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రియదర్శిని మా ట్లాడుతూ 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీ భాషను రాష్ట్ర భాషగా గుర్తించడం జరిగిందని అన్నారు. అప్పటినుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 14న హిందీ భాష ది నోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అల్తమష్ జహంగీర్ ఉపాధ్యాయులు రాజశేఖర్, లక్ష్మణ్ సింగ్, వి ద్యారమణ, హిందీ ఉపాధ్యాయులు బలవంతరావు,శివ కుమార్ తదితరు విద్యార్థులు పాల్గొన్నారు.




## డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలంగాణా ప్రజా పాలన దినోత్సవం

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగా ణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇ.లక్ష్మీనారా యణ మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు15న స్వాతంత్ర్యం వస్తే, తెలంగాణ ప్రాంతానికి మాత్రం ఆ రో జు స్వేచ్ఛరాలేదని అన్నారు.నాటి హైదరాబాద్ సంస్థా నంలో భాగంగా ఉన్న తెలంగాణ నిజాం రాజుల నిరం కుశ పాలనలోరజాకార్ల అరాచకాలతో మగ్గిపోయి అ మాయక ప్రజలపై జరిపిన దాడులు, భూస్వాముల వెట్టి చాకిరీతో ఇక్కడి ప్రజల జీవితాలు అంధకారమయ్యా యనీ తెలిపారు. ఆ అణచివేతకు వ్యతిరేకంగా తెలంగా ణ ప్రజలు వీరోచిత పోరాటఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానంఅధికారికంగా భారత యూ నియన్‌లో విలీనమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో వై స్ ప్రిన్సిపల్ డా.ఎం.చంద్రకాంత్ ,ఐ.క్యు.ఏ.సి సమన్వ య కర్త డా.వి శంకరయ్య ,టి.యస్.కె.సి సమన్వయకర్త జంగం శివకుమార్, అధ్యాపకులు అమరేశం ప్రభాకర్ రావ్, నాగానిక, డా.అరుణ్ కుమార్, కృష్ణ ప్రసాద్, రాణి, చంద్రకాంత్, శశిధర్, సంతోష్, డా.గోదావరి , సురేష్ రెడ్డి ,సంగీత, కీర్తి స్వప్న, మహమూద్, నరేష్ గౌడ్,లక్ష్మణ్, సూపరింటెండెంట్ వసంత లక్ష్మి, సిబ్బంది, విద్యార్థిని వి ద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని శివాజీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకురాలు శ్రీమతి సోమారపు లావణ్య ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమారపు లావణ్య మాట్లాడుతూ, భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించినప్పటికీ, నిజాం నిరంకుశ పాలనలో ఉన్న తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17న విమోచనం లభించిందని గుర్తు చేశారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం నిజాం పాలన ముగిసి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిందని పేర్కొన్నారు. విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకోవాలని ఆమె అన్నారు. నేటి యువత, మహిళలు దేశ అభివృద్ధిలో మరింత చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఆమె కోరారు. బీజేపీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, నాయకులు సులువ లక్ష్మి నరసయ్య, మామిడి రాజేష్, మహావాది




రామన్న, కొండపర్తి సంజీవ్ కుమార్, కొమ్ము శ్రీనివాస్, గోగుల రవీందర్ రెడ్డి, నవీన్ గౌడ్, అరిగల శ్రావణ్, జూపూడి అమరేశ్వరరావు, మండల అధ్యక్షులు ఐత పవన్, అంకార్ భరత్, అలాగే మామిడి సంపత్, బూడిద రమేష్, పంగ రవి, మేడి సంపత్, మేడి రాజు, ఎ. రాజిత, అరిగల మోహన్, కుక్కాడపు మురళి, రాజ్ కుమార్, మంథని మహేష్, అరవింద్, కచకాయల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం.

## - అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు. ఎస్సై రాజు

**హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:-**

భీమదేవరపల్లి మండల కేంద్రం శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లను నడుపుతున్న గణేష్, ప్రశాంత్, మధుకర్‌లపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వీరంతా జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందినవారిగా గుర్తించినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజు హెచ్చరించారు.



# ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

**కరీంనగర్/జమ్మికుంట/ సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:**

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో నిర్వహించ బడిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మేనేజర్ జి. రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# వీణవంకలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**కరీంనగర్/వీణవంక/, సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున ఉదయం వీణవంక పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ జెండాను ఎస్.ఐ ఆవుల తిరుపతి ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రజా పాలన ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట పిఎసిఎస్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, జమ్మికుంటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన ఆవశ్యకత, సహకార సంఘాల ద్వారా రైతులకు అందుతున్న సేవల గురించి చైర్మన్ మాట్లాడారు. ఈ వేడుకల్లో వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి, సీఈఓ వజ్జ రవీందర్, డైరెక్టర్లు, రైతులు, సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.





# ఉమ్మడి తహసీల్ కార్యాలయలలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**మద్నూర్ / సెప్టెంబర్ 17 (అక్షరం న్యూస్ కామారెడ్డి):**

మద్నూర్ ఉమ్మడి మద్నూర్ డోంగ్లీ తహసీల్ కార్యాలయంలలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్నూర్ తహసీల్దార్ ముజీబ్ మద్నూర్ తహసీల్ కార్యాలయం లో, డోంగ్లీ తహసీల్దార్ రంజిత్ కుమార్ డోంగ్లీ తహసీల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బంది సమిష్టిగా జాతీయ గీతం 'జనగణమన' ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్లు ముజీబ్, రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య విలువలను, ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమం అనంతరం అధికారులు, సిబ్బంది పరస్పరం ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి మండలాల తహసీల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా పాలనతోనే అభివృద్ధి సాధ్యం

## - సర్పంచ్ గద్ద కుమారస్వామి

**హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గద్ద కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన సాగినప్పుడే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాణి రాజు, వార్డు సభ్యులు సంగేం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మంద సమ్మయ్య, అంగన్వాడి టీచర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలపై ప్రజాప్రతినిధులు ఎందుకు మౌనం

## - రిజర్వేషన్లతో పదవులు పొందిన వారు మౌనం వీడాలి

## - తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్..

**భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:-**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అవాస్తవ అవమానకర వ్యాఖ్యలు వస్తున్న నేపథ్యంలో రిజర్వేషన్ల ద్వారా రాజకీయ పదవులు పొందిన ప్రజాప్రతినిధులు మౌనం వీడి స్పందించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ కోరారు. దళిత సామాజికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాతగా, న్యాయ కోవిదుడిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను ప్రశ్నిస్తూ కొందరు వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాయలేదు అంటూ ప్రచారం చేస్తున్న వారు అందుకు సంబంధించిన ఆధారాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పోషించిన పాత్ర ఏమిటో ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ప్రజలకు స్పష్టంగా వివరించాలని కోరారు.

ఈ నెల 18న కల్పిత కథానాయకుడు పేరుతో పుస్తక ఆవిష్కరణ జరగనున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో పుస్తకంలోని అంశాలను ప్రభుత్వం పరిశీలించాలని అన్నారు. చట్టవిరుద్ధమైన లేదా అవమానకరమైన అంశాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రాల ఏర్పాటు, పునర్వ్యవస్థీకరణకు రాజ్యాంగపరమైన ప్రక్రియ ఉందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా రాజ్యాంగబద్ధమైన ప్రక్రియలోనే జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను గౌరవించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు.

తాజా, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పార్టీలు వ్యక్తిగత విభేదాలకు అతీతంగా ఏకమై ముఖ్యమంత్రిని కలిసి అంబేద్కర్‌పై జరుగుతున్న అవమానకర ప్రచారంపై వివరించాలని సూచించారు. అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

అంబేద్కర్ అవార్డు గ్రహీతలు, దళిత రత్నాలు, గాయకులు, కవులు, కళాకారులు, మేధావులు, దళితబహుజన సంఘాల నాయకులు స్పందించి ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మాడుగుల సంపత్, ధర్మారం ఉపసర్పంచ్ కొత్తపల్లి వంశీ, వేముల జగదీష్, కొయ్యడ నగేష్, గొర్రె ప్రభాకర్, చెప్యాల స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు నమోదు చేయాలి

**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 17/ అక్షరం న్యూస్:**

అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి సమా జంలో విద్వేషాలు రెచ్చగొడుతున్న హమారా ప్రసాద్‌పై తక్షణమే దేశద్రోహం కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయాల ని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గురువారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఎన్.రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ"గాంధీని గాడ్సే కాల్చి చంపినట్లే, ఒకవేళ అంబేద్కర్ ఇప్పుడు బ్ర తికి ఉంటే నేనే కాల్చి చంపేవాడినని" హమారా ప్రసాద్ అనడం అత్యంత దుర్మార్గమన్నారు. అంబేద్కర్‌ను ఒక కల్పిత నాయకుడిగా చిత్రీకరిస్తూ ఆయన చేస్తున్న విద్వే షపూరిత వ్యాఖ్యలను, ఆయన రాస్తున్న పుస్తకాన్ని తక్ష ణమే నిషేధించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ బిట్ల సురేందర్, యువజన సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు బబ్లు, ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడు మర్లు సా యిబాబు, ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు అమృతి, మం డల ప్రధాన కార్యదర్శి కుసులకంటి సాయిలు. మండల నాయకులు, శ్రీను, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు



# బీసీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులకు సామగ్రి పంపిణీ

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని బీసీ బాలుర హాస్టల్ లో గురువారం మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు అవసరమైన సామగ్రి పంపిణీ కా ర్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు షూస్, బ్యాగులు, బెడ్‌షీట్లు, దుప్పట్లు (బ్లాంకెట్లు) పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీ వన్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, 6వ వార్డు కౌన్సి లర్ సయ్యద్ గఫార్, కాంగ్రెస్ జిల్లావైస్ ప్రెసిడెంట్ విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# కోల్ ఇండియా మాదిరిగా జేబీసీసీఐ సంఘాలకు సమాన అవకాశం కల్పించాలి

**- సింగరేణి వాస్తవ లాభాలపైన 40 శాతం వాటాను పంపిణీ చేయాలి**

**- బి ఎం ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య**

**మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 17/ అక్షరం న్యూస్ -:**

సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల కాల పరిమితి ముగిసిన నేపథ్యంలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ప్రకటించే వరకు జేబీసీసీఐ లో ప్రాతినిధ్యం వహిస్తున్న కార్మిక సంఘాలకు కోల్ ఇండియా మాదిరిగా సమాన ప్రాతినిధ్యం, సమాన హోదా కల్పించాలని బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోల్ ఇండియాలో అనుసరిస్తున్న విధానాన్ని సింగరేణిలో కూడా అమలు చేయాలని గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు జేబీసీసీఐ ప్రాతినిధ్య సంఘాలన్నింటినీ అధికారిక సమావేశాలు, చర్చలు, కార్మికుల సంక్షేమం సేఫ్టీ, మైన్స్ కమిటీ వెల్ఫేర్, మరియు కార్మిక సంక్షేమానికి సంబంధించిన ఇతర సమావేశాలకు సమానంగా ఆహ్వానించాలన్నారు.జేబీసీసీఐలో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతి సంఘానికీ కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం సమాన అవకాశం ఉండాలన్నారు. గతంలో కూడా ఎన్నికలు జరిగే వరకు ఇటువంటి విధానాన్ని అనుసరించినందుని, అదే ప్రజాస్వామ్య పద్ధతిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసినారు. సింగరేణి సంస్థ పరంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని, వాస్తవ లాభాలపైన 40 శాతం వాటా పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. 12వ వేతన కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్ ఇవ్వడంలో జాప్యం తగదన్నారు. ఈ సమావేశంలో సింగరేణి కోల్ మైండ్స్ కార్మిక సంఘం బి ఎం ఎస్ నాయకులు కారంపూడి శ్రీనివాసరావు, మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు గుర్రం ప్రదీప్ కుమార్, మందమర్రి ఏరియా కార్యదర్శి చెట్టి వీరన్న, బిజెపి సీనియర్ నాయకులు డి.వి దీక్షితులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి

**మద్నూర్ / సెప్టెంబర్ 17**

**(అక్షరం న్యూస్ కామారెడ్డి):**

రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బాన్సువాడ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మద్నూర్ డిప్యూటీ తహసీల్దార్ ఎం.డి. ఖాలీద్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు చేపట్టిన నిరవధిక బంద్‌లో భాగంగా తమ సమస్యలను ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు.రైస్ మిల్లర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి, పౌరసరఫరాల సంస్థకు ఎప్పటికప్పుడు పూర్తి సహకారం అందిస్తూ ప్రజాపంపిణీ వ్యవస్థ విజయవంతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అయితే కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక, ఆర్థిక, నిర్వహణపరమైన సమస్యలతో మిల్లింగ్ పరిశ్రమ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే.**

1520 శాతం షార్ట్‌ఫాల్‌పై ఒత్తిడి చేయవద్దని ప్రస్తుత నిల్వల్లో సహజ కారణాలతో ఏర్పడుతున్న షార్ట్‌ఫాల్ విషయంలో వెంటనే డబ్బులు చెల్లించాలని మిల్లర్లపై ఒత్తిడి చేయకుండా, ప్రభుత్వం నిర్ణయించిన గడువులో సీఎంఆర్ డెలివరీలు పూర్తి చేసుకునేందుకు తగిన అవకాశం కల్పించాలని కోరారు.

**రబీ 202526 బాయిల్డ్ ధాన్యాన్ని తరలించాలి**

బాయిల్డ్ రకం ధాన్యాన్ని బాయిల్డ్ మిల్లుల్లోనే దింపుకున్నామని, ప్రతి గింజను బాయిల్డ్ బియ్యంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రభుత్వానికి అవసరం లేని ధాన్యాన్ని టెండర్లు లేదా ఇతర మార్గాల ద్వారా త్వరగా తరలించాలని విజ్ఞప్తి చేశారు.

**నాన్‌ఫ్యాక్ ధాన్యంతో ఆర్థిక నష్టం**

నిబంధనలకు విరుద్ధంగా వచ్చిన నాన్‌ఫ్యాక్ ధాన్యం వల్ల సార్టెక్స్ ప్రక్రియలో డిస్‌కలర్, డ్యామేజ్ బియ్యం ఏర్పడి, తక్కువ ధరకు విక్రయించాల్సి వస్తోందని మిల్లర్లు తెలిపారు. దీంతో క్వింటాల్‌కు సుమారు రూ.750 నుంచి రూ.1,000 వరకు నష్టం వస్తోందని పేర్కొన్నారు. తొమ్మిది నెలల జాప్యంతో తరుగు, డ్రయింగ్ లాస్ ఖమీ 202526 ఖరీఫ్ ధాన్యం మిల్లులకు చేరిన తర్వాత సుమారు తొమ్మిది నెలల పాటు సీఎంఆర్ తీసుకోకపోవడం వల్ల ధాన్యంలో తేమ తగ్గి బరువు తగ్గిందని తెలిపారు. దీనిని సహజ తరుగు, డ్రయింగ్ లాస్‌గా పరిగణించాలని కోరారు.



**ఓపెన్ స్టోరేజీ, గోదాముల సమస్య పరిష్కరించాలి**

రైతులకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఆరుబయట కూడా ధాన్యం నిల్వ చేశామని, ప్రస్తుతం గోదాముల్లో స్థలం లేకపోవడంతో బాయిల్డ్ బియ్యం తీసుకోవడం నిలిచిపోయిందని తెలిపారు. వర్షాలు, ఎండల కారణంగా ధాన్యం దెబ్బతిని నష్టాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐ అధికారులతో చర్చించి బియ్యం స్వీకరణకు అవసరమైన గోదాం స్థలాన్ని కేటాయించాలని కోరారు.

**ఫిజికల్ వెరిఫికేషన్లు నిలిపివేయాలి**

సహజ తరుగు, నాణ్యత సమస్యలు, గోదాముల కొరత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, తమ డిమాండ్లు పరిష్కరించే వరకు ఆకస్మిక భౌతిక తనిఖీలు, కఠిన చర్యలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ గడువును కనీసం మరో రెండు నెలలు పొడిగించాలని కోరారు.అదేవిధంగా డిఫాల్ట్ మిల్లులపై విధించిన 25 శాతం నుంచి 12 శాతం వరకు ఫైన్‌ను మాఫీ చేయాలని రైస్ మిల్లర్లు కోరారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తమ సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. రైస్ మిల్లింగ్ పరిశ్రమపై ఆధారపడిన వేలాది మంది కార్మికుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ రైతంగా పోరాట దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను, పోరాటయోధుల పేర్లను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి.**

**సిపిఎం హుజురాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్**

**కరీంనగర్/ హుజురాబాద్/ సెప్టెంబర్ 17/ అక్షరం న్యూస్:**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మండల కమిటీ ఆధ్వర్యంలో డిపో క్రాస్ నుండి అంబేద్కర్ ఈ యొక్క కార్యక్రమానికి చౌరస్తా ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమ అనంతరం మండలకార్యదర్శి కొప్పు ల శంకర్ మాట్లాడుతూ 1946నుండి 1951 వరకు ఐదు సంవత్సరాల పాటు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదట భూస్వాములు,దొరలు జాగిర్దారులు, నైజాం నవాబుకు వ్యతిరేకంగా, కుల, మత ప్రాంత,బాషలకి కతితంగా ఈ పోరాటం జరిగిందని, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన ఎర్రజెండా నాయకత్వంలో సాయుధ పోరాటం కొనసాగిందని దీనిని గమనించిన నెహ్రూ,పటేల్ ప్రభుత్వ సైన్యం రంగంలోకి దిగి నిజాం రాజుతో యధాతధా ఒప్పందం చేసుకున్న యూనియన్ గవర్నమెంట్, కమ్యూనిస్టుల పోరాటాన్ని నిజం ఎదుర్కోలేని గ్రహించి తెలంగాణ రాజ్యం తమ చేతుల్లోకి తెచ్చుకోవాలని హడావిడిగా పటేల్ సైన్యం 1948 సెప్టెంబర్ 13న రంగంలోకి దిగిందని సెప్టెంబర్ 17న నిజాం రాజ్యం భారత దేశంలో విలీనం అయింది. పటేల్ నెహ్రూ ఏ చరిత్ర లేకుండా నిజాం ను రాజ్ ప్రముఖుగా చేశారు. రజాకారు లతో కుమ్మక్కై ప్రజల్ని హింసించిన నిజామ్ నావాబు రాజు ను జైల్లో వేసి శిక్షించకుండా పదవిలో కూర్చోబెట్టడం ద్వారా నెహ్రూ పటేల్ ప్రభుత్వం దొరల వైపు అని తేలిపోయింది.ప్రజల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులపై దాడులు చేసి 2500 మంది కమ్యూనిస్టు నాయకులను కార్యకర్తలను పొట్టను పెట్టుకున్నది పటేల్ సైన్యం, అని ఎర్రజెండా నాయకత్వంలో జరిగిన పోరాటం ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు తెలంగాణలో పంచబడిందని తెలిపారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో సంబంధంలేని నేటి బిజెపి పార్టీ పోరాట స్ఫూర్తిని త్యాగాలను వక్రీకరిస్తూ కేవలం దీనిని అప్పటి నిజాం ముస్లిం రాజు కావున, హిందువులపై దాడిగా చిత్రీకరిస్తూ ఈ పోరాట నికి మతతత్వాన్ని పు లుముతుందని దానితో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందని ఆరోపించారు, దీనిని విమోచన దినంగా ప్రకటించాలని ప్రచారం చేస్తుందని, ఇది సరైన కాదని వాస్తవానికి, భారతదేశంలో అప్పటి హైదరాబాద్ రాజ్యం విలీనం మాత్రమే జరిగిందని తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విలీన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో,పార్టీ మండల కమిటీ సభ్యులు కొంకట చంద్రయ్య, రాచపల్లి సారయ్య, రాసపల్లి శంకర్ , సిఐ టియు జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల కుమార్, వెంకటేష్ మహేష్ ఎల్లయ్య లింగయ్య రవి తదితరులు పాల్గొన్నారు.



# సర్వే నంబర్ 1228లో అసలెంత భూమి?

**మిగిలింది ఎంత.. ఆక్రమణలకు పోయింది ఎంత?**

**ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వేకు డిమాండ్**

**ఆక్రమణలు తేలితే స్వాధీనం చేసుకోవాలని గిరిజనుల విజ్ఞప్తి**

**భద్రాద్రికొత్తగూడెం / అశ్వారావుపేట / సెప్టెంబర్ 17 / అక్షరం న్యూస్**

:అశ్వారావుపేట మండలం అల్లిగూడెం పరిధిలోని సర్వే నంబర్ 1228 భూములపై నెలకొన్న వివాదాలకు సమగ్ర సర్వేతో ముగింపు పలకాలని స్థానిక గిరిజనులు కోరుతున్నారు. ప్రభుత్వానికి చెందిన రెవెన్యూ భూముల్లో కొంతమేర ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితిని తేల్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**వందల ఎకరాల భూమిపై స్పష్టత ఏది?**


సర్వే నంబర్ 1228 పరిధిలో గతంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. తుపాకుల కర్మాగారం ఏర్పాటుకు ప్రభుత్వం భూమిని కేటాయించినట్లు పేర్కొంటున్నారు. అయితే అప్పట్లో ఎంత భూమి కేటాయించారు? ప్రస్తుతం ప్రభుత్వ ఆధీనంలో ఎంత ఉంది? మిగిలిన భూమి పరిస్థితి ఏమిటనే వివరాలపై స్పష్టత రావాల్సి ఉందని అంటున్నారు.

**రికార్డులు.. హద్దులు పరిశీలించాలి**

రెవెన్యూ అధికారులు పాత భూ రికార్డులను పరిశీలించడంతో పాటు సర్వే నంబర్ 1228లోని భూమిని క్షేత్రస్థాయిలో కొలవాలని గిరిజనులు కోరుతున్నారు. రికార్డుల్లో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయి హద్దులు, గతంలో జరిగిన కేటాయింపులు, ప్రస్తుతం భూమిని అనుభవిస్తున్న వారి వివరాలను సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఆక్రమణలు నిర్ధారణ అయితే స్వాధీనం**

సమగ్ర సర్వేలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భూములపై ఉన్న పట్టాలు, హక్కులు,




కేటాయింపులకు సంబంధించిన పత్రాలను కూడా అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.

**గిరిజనులు.. ప్రజా అవసరాలకే వినియోగించాలి**

ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చే భూమిని అర్హులైన స్థానిక గిరిజనుల ప్రయోజనాలకు వినియోగించాలని వారు కోరుతున్నారు. గిరిజనులకు కేటాయించే అవకాశం లేని పక్షంలో పాఠశాలలు, వైద్యశాలలు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి వినియోగించి ప్రజా ప్రయోజనాలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి**

సర్వే నంబర్ 1228 భూములపై కొనసాగుతున్న అనుమానాలకు తెరదించేందుకు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అల్లిగూడెం గిరిజనులు కోరుతున్నారు. సమగ్ర సర్వే ఎప్పుడు నిర్వహిస్తారో స్పష్టత ఇవ్వడంతో పాటు, సర్వే అనంతరం భూముల వాస్తవ పరిస్థితిని ప్రజలకు వెల్లడించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 17: తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ17 సెప్టెంబరు 1948న నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానంనకు విముక్తి లభించిందని, ఈ చారిత్రక ఘట్టం తెలంగాణ చరిత్రలో అత్యంత ముఖ్యమైన రోజు అని, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారుకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కావటి ముత్యాలు, వల్లాల ఉపేందర్, మర్కాల వెంకట రెడ్డి, మల్కపురం శ్రీకాంత్, దైతాల రంజిత్, కీర్తి వెంకటేష్, తోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 17: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ తో పాటు తండాలకు గ్రామ పంచాయతీ హోదా కల్పించిన మాజీ సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతగా తెలంగాణ విమోచన దినం పురస్కరిం చుకుని మండలంలోని యాపలగడ్డ తండాలో స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో పాటు బీఆర్ఎస్ నాయకులు, తండావాసులు కేసీఆర్ చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జ్ వై.కుమార్ గౌడ్, కొర్ర రాజేందర్ నాయక్,ముసిపట్ల విజయ్, గూడ కిరణ్ కుమార్, దుబ్బాక హరీష్, నూనెముంతల యాకస్వామి, పల్నాటి రాజిరెడ్డి. హరి నాయక్, బండి కుమారస్వామి, మడ్లపల్లి సునీత, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 17: తెలంగాణకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిన సెప్టెంరు 17వ తేదిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమంలో జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో కావ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేష్ రెడ్డి, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ గజేటి వేణు, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ నరేష్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, కోళ్ల రవి. లింగాజి, మేకల నరేందర్, ఎండి. బాషుమియా, క్రాంతి కుమార్, కొలిపాక మల్లేష్, కావటి భాస్కర్,రాజ్ కుమార్., మధు, సత్యనారయణ, కడారి మహేందర్, స్పందన్ రెడ్డి, చెంచు రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు

## ఎన్టిపిసి లేబర్ గేట్ వద్ద విశ్వకర్మ జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టు లేబర్ యూనియన్ బీఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం ఎన్టిపిసి రామగుండం గేట్ నంబర్ 2 కాకతీయ కమాన్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి గొల్లూరి పురుషోత్తం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడిని స్మరించుకుంటూ కార్మికుల సంక్షేమం, భద్రత, అభ్యున్నతి కోసం కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. పారిశ్రామిక రంగ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు హరి రాజిరెడ్డి, లెక్కల పవన్, ఎండీ అన్వార్, తిరుపతి రెడ్డి, దాసరి రాజకుమార్, కంద లోకానందన్, తోట రవి, జిల్లా సామాజిక మాధ్యమాల బాధ్యుడు అగ్గు అజయ్‌తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



పాల్గొన్న ఆంజనేయులు సాగర్

అంజయ్య నగర్ డివిజన్ ప్రతినిధి: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్ నగర్ కాలనీలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబర్ 17న ప్రతి గణేశ్ మండపం ముందు భారత జాతీయ జెండాను ఆవిష్కరించి, వందేమాతరం ఆలపించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిద్ధిక్ నగర్ కాలనీలోని గణేశ్ మండపం వద్ద శ్రీ ఛత్రపతి శివాజీ సేన సభ్యుడు కైలా రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంజయ్య నగర్ డివిజన్ నాయకులు అంజనేయులు సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అంజనేయులు సాగర్ మాట్లాడుతూ, ఐకమత్యంతోనే సమాజంలో ఎన్నో సమస్యలను అధిగమించి విజయాలను సాధించగలమని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ఉండాలని, కలిసికట్టుగా ముందుకు సాగుతూ తమ సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు.అలాగే, గణేశ్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్న సమయంలో గణేశ్ మండపం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం దేశభక్తికి, భక్తికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గణేశ్ నవరాత్రులను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, పరస్పర సహకారంతో, పూర్తి జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధిక్ నగర్ జనరల్ సెక్రెటరీ కైలా రవీంద్ర రెడ్డి, సదార్ రాము, లక్ష్మయ్య సాగర్, భీం సాగర్, సంపత్ రెడ్డి, గణేశ్, రోహిత్ సాగర్, అభిలాష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో యాదవులకు పెరిగిన రాజకీయ ప్రాధాన్యత ..!!

- **గ్రామంలో ఇప్పటివరకు యాదవ సామాజిక వర్గంలో రాజకీయంగా కీలకమైన పదవుల్లో అవకాశాలు రాలేదు**
- **ఇప్పుడిప్పుడే యాదవ యువత లో రాజకీయ చైతన్యం**
- **వచ్చిన అవకాశాలతో తమను తాము నిరూపించుకునే ప్రయత్నం**

హనుమకొండ, ధర్మసాగర్, సెప్టెంబర్ 17, అక్షరం న్యూస్

ధర్మసాగర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గంటే సాంబరాజు యాదవ్ ఎన్నిక కావడం ముఖ్యంగా యాదవ సామాజిక వర్గంలో కాకుండా గ్రామంలోనే ఆసక్తిని కలిగిస్తున్న పరిణామంగా చెప్పవచ్చు.ఒక పదవి రావడం సాధారణ రాజకీయ పరిణామం కావచ్చు. కానీ ఎన్నో ఏళ్లుగా రాజకీయంగా ఎదగాలనుకున్న ఒక సామాజిక వర్గానికి ఆ పదవి ఒక కొత్త అవకాశానికి, కొత్త ఆలోచనకు, కొత్త నాయకత్వానికి నాంది.ధర్మసాగర్ గ్రామ రాజకీయ చరిత్రను పరిశీలిస్తే, స్థానికంగా అన్ని సామాజిక వర్గాలు రాజకీయంగా తమ ప్రాధాన్యతను కనబరిచినప్పటికీ యాదవ సామాజిక వర్గం రాజకీయంగా వెనకబడి ఉన్నది అన్నది వాస్తవం. ఇప్పుడిప్పుడే యువతలో చైతన్యం పెరిగి రాజకీయంగా ఎదగాలని కొత్త ఆలోచనతో ముందుకు సాగుతుంది. గంటే సాంబరాజుకు వచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకొని బాధ్యతగా ఉండి సమాజంలో తనకు, తన సామాజిక వర్గానికి మంచి పేరు తీసుకు వచ్చేలా ఉండాలని గ్రామంలో చర్చ జరుగుతుంది.

## ఆర్ఎఫ్‌సీఎల్ ఉన్నతాధికారులతో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల సమీక్ష



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతో హుస్సేన్ నాయక్ గురువారం రామగుండంలోని ఆర్ఎఫ్‌సీఎల్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థలో ఎస్టీ ఉద్యోగులు, కార్మికులకు సంబంధించిన అంశాలతో పాటు సంస్థ కార్యకలాపాలు, స్థానికంగా నెలకొన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు.అనంతరం రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించిన ఆయన యూరియా తయారీ విధానం, ఉత్పత్తి ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు. యూరియా ఉత్పత్తికి సంబంధించిన వివిధ దశలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరిశ్రమ కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా సంస్థ పనితీరు, ఉద్యోగులు, కార్మికులు, స్థానిక ప్రజలకు సంబంధించిన అంశాలను మరింత సమగ్రంగా తెలుసుకునే అవకాశం లభించిందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## ములకలపల్లి మండలంలో భక్తిశ్రద్ధలతో వినాయక పూజలు.. విరాళం అందజేత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /సెప్టెంబర్ 17 /అక్షరం న్యూస్:

ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని సుబ్బనపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు గుర్రం జయసుధా దంపతులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వినాయక స్వామి వారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు.ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో భాగంగా వినాయక ఉత్సవ కమిటీకి వారు తమ వంతు సహాయంగా రూ. 1,116/- విరాళాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గుర్రం కృష్ణమూర్తి, కృష్ణవేణి, వర్ష, సుక్కమ్మలతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు రామిశెట్టి శ్యామ్ కుమార్, సడియం ఉదయ్ కిరణ్, బండి సాయికుమార్, దుబ్బా సురేష్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ములకలపల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 17/ అక్షరం న్యూస్:

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ ములకలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను, స్వాతంత్ర్యం కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి ప్రథమ బాధ్యత అని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేళ వీరుల త్యాగాలకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ గొప్ప చరిత్రను భావితరాలకు తెలియజేయడంతో పాటు, యువతలో దేశభక్తి, ప్రజాసేవ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు.అలాగే, దేశ ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు, ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా.. బీజేపీ కార్యకర్తలు స్థానిక రామాలయంలో 25 దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్యం మణికంఠ సాయి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు పాలకుర్తి ప్రసాద్, జిల్లా నాయకులు కోటోజు రాంబాబు, గొడ్ల రాజయ్య, నారాయణ రాజేంద్రగుప్త తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా అన్నదానం

- **భక్తజనంతో కిటకిటలాడిన వినాయక మండపం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ సెప్టెంబర్ 17 /అక్షరం న్యూస్:

గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్థానిక వినాయక మండపం వద్ద ప్రముఖ దాత కనగాల అనంత రాములు ఆధ్వర్యంలో గురువారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఉదయం గణనాథునికి వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ విశేష పూజలు, హారతి నిర్వహించిన అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో మండప ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కలకలాడింది. ?ఈ సందర్భంగా దాత కనగాల అనంత రాములు మాట్లాడుతూ... విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలనే సంకల్పంతో ఈ అన్నదానాన్ని చేపట్టినట్లు తెలిపారు. స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు స్థానిక ప్రముఖులు, యువకులు, గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలందించారు.

# లారీ యజమానుల సంక్షేమానికి రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అండ



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘానికి గౌరవాధ్యక్షుడిగా రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు, మెకానికులు, మోటారు రంగంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని సంఘం అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. లారీ యజమానుల పరిస్థితి దయనీయంగా ఉన్న సమయంలో రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ గౌరవాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు. లోడింగ్ లేకపోవడంతో అనేక మంది లారీ యజమానులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కొందరి వాహనాలను ఆర్థిక సంస్థలు స్వాధీనం చేసుకున్నాయని తెలిపారు. మరికొందరు లారీలు విక్రయించుకుని రంగం నుంచి వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో లారీ యజమానుల కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పలు చర్యలు చేపట్టారని శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. వరి ధాన్యం రవాణాకు సంబంధించిన లోడింగ్ అవకాశాలను కల్పించడంతో పాటు ఎన్టీపీసీ నుంచి కూడా లారీలకు లోడింగ్ అవకాశాలు వచ్చేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. బొగ్గు లోడింగ్ తీవ్రంగా పడిపోయిన సమయంలో హైదరాబాద్‌తో పాటు సిమెంట్ సంస్థలు, రవాణా రంగానికి చెందిన వారితో చర్చించి లారీలకు లోడింగ్ అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సుమారు వంద లారీలకు బొగ్గు లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకున్నారని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సంఘం పార్కింగ్ ప్రాంగణంలో సుమారు రూ.80 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా సహకరించారని పేర్కొన్నారు. యూరియా లోడింగ్‌కు సంబంధించి కూడా సంబంధిత సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారితో చర్చలు జరుపుతూ లారీ యజమానుల సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. లారీ యజమానుల కుటుంబాలతో పాటు డ్రైవర్లు, క్లీనర్లు, మెకానికులు, హోటల్ కార్మికులు, మోటారు రంగంపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి కుటుంబం బాగుండాలనే ఉద్దేశంతో రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పనిచేస్తున్నారని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సంఘం 40 ఏళ్ల చరిత్రలో ఇంతగా సేవలందించిన నాయకుడు మరొకరు లేరని పేర్కొంటూ, ఆయనకు లారీ యజమానుల సంఘం తరఫున ఎల్లప్పుడూ కృతజ్ఞతగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. ఖాజా మొహినొద్దీన్ (అమ్మభాయ్), తంగెళ్ల పాండురంగారావు, గంద్ర రఘుపతిరావు, కర్రి తరుణ్‌కుమార్, వైద్య శ్రీనివాస్, ఎం.డి. సలీం పాషా, యన్న రాంరెడ్డి, గుడికందుల లచ్చయ్య, ఎం.డి. రాజ్ మహ్మద్, సయ్యద్ కరీం, గంద్ర ఆనందరావు, మాదారపు హరీష్‌రావు, పొన్నం శ్యామ్‌సుందర్ గౌడ్, చల్లా రాజిరెడ్డి, ఎం.డి. మొహిత్ ఖాన్, వాజిద్, శ్రీనివాస్, మంతరెడ్డి, చెల్పూరి సతీష్, మేకల రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన రిజర్వేషన్ల పెంపు ఘనత కేసీఆర్‌దే

- బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి
- కొత్తగూడలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం




మహబూబాబాద్ జిల్లా /కొత్తగూడ/ సెప్టెంబర్ 17 (అక్షరం న్యూస్ ) తెలంగాణా లో గిరిజనులకు రిజర్వేషన్లను పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ బాబుతో కలిసి హాజరై మాట్లాడారుతెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని నాగజ్యోతి పేర్కొన్నారు. గిరిజనులకు విద్య, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2022 సెప్టెంబర్ 30న ఈ పెంపు అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వ పత్రాల్లోనూ నమోదైంది గిరిజనుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆమె అన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా సదుపాయాల విస్తరణ, సాగుకు ప్రోత్సాహం వంటి చర్యలకు అప్పటి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొన్నారుగిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను గిరిజన సమాజం గుర్తు చేసుకుంటోందని నాగజ్యోతి అన్నారు. రిజర్వేషన్ల పెంపు నిర్ణయం వల్ల గిరిజన యువతకు విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు పెరిగాయని తెలిపారు

### కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

సమావేశం అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బడే నాగజ్యోతి కొత్తగూడ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ తమ అభిమానం, మద్దతును వ్యక్తం చేశారు. గిరిజనుల సంక్షేమానికి సంబంధించి గతంలో తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించడంతో పాటు, గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ శ్రేణులకు నాగజ్యోతి సూచించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, యువతకు విద్యా--ఉద్యోగ అవకాశాలు, తండాల్లో మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై బీఆర్ఎస్ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కలపల్లి రవీందర్రావు, కాసర్ల సాంబయ్య, తక్కలపల్లి దేవేందర్రావు, కున్సోత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# సిద్దిక్ నగర్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు..

- జాతీయ జెండా ఆవిష్కరించిన అంజనేయులు సాగర్



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ కాలనీలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబర్ 17న ప్రతి గణేశ్ మండపం ముందు భారత జాతీయ జెండాను ఆవిష్కరించి, వందేమాతరం ఆలపించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిద్దిక్ నగర్ కాలనీలోని గణేశ్ మండపం వద్ద శ్రీ ఛత్రపతి శివాజీ సేన సభ్యుడు కైలా రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంజయ్య నగర్ డివిజన్ నాయకులు అంజనేయులు సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అంజనేయులు సాగర్ మాట్లాడుతూ, ఐకమత్యంతోనే సమాజంలో ఎన్నో సమస్యలను అధిగమించి విజయాలను సాధించగలమని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ఉండాలని, కలిసికట్టుగా ముందుకు సాగుతూ తమ సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు. అలాగే, గణేశ్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్న సమయంలో గణేశ్ మండపం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం దేశభక్తికి, భక్తికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గణేశ్ నవరాత్రులను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, పరస్పర సహకారంతో, పూర్తి జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దిక్ నగర్ జనరల్ సెక్రెటరీ కైలా రవీంద్ర రెడ్డి, సదార్ రాము, లక్ష్మయ్య సాగర్, భీం సాగర్, సంపత్ రెడ్డి, గణేశ్, రోహిత్ సాగర్, అభిలాష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మూకమామిడిలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ప్రారంభం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 17/ అక్షరం న్యూస్:

ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామ పంచాయతీలో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం (విమోచన దినోత్సవం) సందర్భంగా జాతీయ జెండాను సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ఎగరవేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు స్వచ్ఛతా హి సేవా - స్వభావ్ స్వచ్ఛతా,సంస్కార్ స్వచ్ఛతా కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.మొదటగా పంచాయతీ ఆవరణలో ఎస్ హెచ్ జి మహిళలు,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.తడి చెత్త,పొడి చెత్త వేరుచేయడం,ప్లాస్టిక్ రహిత గ్రామం పై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం పంచాయతీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ.సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు మన పంచాయతీలో ప్రతిరోజూ ఉదయం ఒక వీధిలో శ్రమదానం,పాఠశాలలు,అంగన్వాడీలు,మంచినీటి పథకాలు,మురుగు కాలువల శుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తాం.మన మూకమామిడిని ఆదర్శ స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు వార్డు సభ్యులు,అన్ని రాజకీయ పార్టీలు,యువత,మహిళా సంఘాల సభ్యులందరూ కలిసి రావాలి. అక్టోబర్ 2 ముగింపు రోజున చురుకుగా పాల్గొన్న వారికి పంచాయతీ తరపున ఘనంగా సన్మానం చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ దోమల అరుణ్ కుమార్, వార్డు సభ్యులు భూక్యా అశోక్, వివో లు లలిత,అరుణ, కృష్ణకుమారి, రింగు బాలకృష్ణ,వెంకటేష్,గణేష్ పొదుపు సంఘాల మహిళలు,పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 17: అక్షరం న్యూస్: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ పి. నీరజ జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు దారితీసిన ఉద్యమ చరిత్రను, ప్రజాస్వామ్య విలువలను గుర్తుచేసుకున్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు పరెడి వెంకటరమణ, డాక్టర్ మద్దిమడుగు సైదులు, వెంకన్న, శ్రీనివాసులు, సునీత, నరేందర్, అంజయ్య, నరసింహచారి, గణేష్, వీరు, వీరేష్, సిబ్బంది అన్వేష్, వెంకన్న, ఖాన్ బేగం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

- ఉత్సవ సమితి సభ్యులు మత పెద్దలతో సిపి సమావేశం




జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: గణపతి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో, మత సామరస్యానికి ప్రతీకగా నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని మతపెద్దలు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చిన్నపాటి వివాదాలు తలెత్తినా ఎవరూ ఆవేశానికి లోనై గుంపులు కూడగట్టకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. నిమజ్జన శోభాయాత్రలో అన్ని మతాల విశ్వాసాలు, ప్రార్థనా స్థలాలు, ప్రజల మనోభావాలను గౌరవించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య, వివాదాస్పద ప్రచారాలను నమ్మవద్దని, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు స్పందించకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్, ప్రత్యేక విభాగం ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఇన్‌స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్, శ్రీనివాస్ రావు, ఎస్ఐలు మనోహర్, రాజేందర్, చంద్రశేఖర్, సంధ్యారాణి, శ్రీలత, మతపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మత చరిత్ర కాదు.. వర్గ పోరాట చరిత్ర

- కమ్యూనిస్టులే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 17/ అక్షరం న్యూస్:

జమ్మికుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ముగింపు సభ కామ్రేడ్ దండిగారి సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు వక్తలుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే కుట్ర జరుగుతుందని ఇది హిందువులకు ముస్లింలకు మధ్య జరిగిన గొడవ అని మతోన్మాదులు అబద్ధపు ప్రచారాన్ని చేస్తున్నారని నిజంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మత పోరాటం కాదని వర్గ పోరాటమని అన్నారు. ఈ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని మతోన్మాదులకు అనువంత సంబంధం లేదని అన్నారు. భూమి, భుక్తి వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం అంటరానితనం కులవిక్ష దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన మహోజ్వల పోరాటమే తెలంగాణ రైతు సంఘం పోరాటం అని అన్నారు. ఈ పోరాటంలో చిట్యాల ఐలమ్మ దొడ్డు కొమరయ్య రావి నారాయణరెడ్డి భీమిరెడ్డి నరసింహారెడ్డి పుచ్చలపల్లి సుందరయ్య ,మల్లు స్వరాజ్యం షేక్ బందగి బద్దం ఎల్లారెడ్డి ముక్దుం మెయిన్ ద్దిన్ లాంటి అనేకమంది అమరవీరులు దున్నేవానికి భూమి కావాలని దొరల ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ 3,500 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి నాలుగువేల 500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అమరులయ్యారని అన్నారు. ఇట్లాంటి మహత్తర పోరాటాన్ని విమోచన దినమని విద్రోహ దినము అని రకరకాల పేర్లతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఇది విద్రోహం, విమోచనం కాదనీ విలీన దినమని అన్నారు. పోరాటంలో పాల్గొన్న అమరులందరికీ జోహార్లు అర్పించారు. రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పైన ప్రజల హక్కుల కోసం సమసమాజ స్థాపన కోసం ప్రజా పోరాటంలో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, మండల కార్యదర్శి జక్కుల రమేష్, మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్, బాసిర సంపత్ రావు, , కన్నం సదానందం, వీర రాజకుమారి, బైరం సమ్మయ్య, రాచపల్లి తిరుపతి, ఐలయ్య నాయకులు సాగర్లకుమార్, పోచయ్య, కిరణ్, కరుణాకర్, రాజు, పాల్గొన్నారు.

## ఆపదలో రక్తమే ప్రాణదానం..

- 13వ సారి రక్తదానం చేసిన రవి గౌడ్



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి అండగా నిలవడమే లక్ష్యంగా సేవలందిస్తున్న హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు కంకటి రవి గౌడ్ మరోసారి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. గురువారం కాలుకు గాయంతో సింగరేణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిరిమిడి పుల్లక్కకు రక్తదానం చేసి ప్రాణాపాయ సమయంలో ఆదుకున్నారు. దీంతో రవి గౌడ్ ఇప్పటివరకు 13వ సారి రక్తదానం చేశారు.ఎన్టీపీసీ పారిశ్రామిక ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా హెల్పింగ్ హాండ్స్, శ్రీ భగవతి యువజన సంఘాన్ని ఏర్పాటు చేసి రవి గౌడ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి తన మిత్రబృందంతో పాటు యువజన సంఘం సభ్యుల ద్వారా రక్తదానం చేయిస్తూ పలువురికి అండగా నిలుస్తున్నారు.తాజాగా మిరిమిడి పుల్లక్కకు రక్తం అవసరమని తెలుసుకున్న రవి గౌడ్ వెంటనే స్పందించి స్వయంగా రక్తదానం చేశారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడేందుకు చేస్తున్న ఈ సేవలను సింగరేణి ఆసుపత్రి వైద్యులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు అభినందించారు. యువత సేవా కార్యక్రమాల్లో మరింతగా భాగస్వాములు కావాలని వారు ఆకాంక్షించారు.రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాన్ని నిలబెట్టే అవకాశం లభిస్తుందని, ప్రతి ఆరోగ్యవంతుడూ రక్తదానానికి ముందుకు రావాలని రవి గౌడ్ కోరారు. తనకు సాధ్యమైనంత వరకు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అండగా నిలుస్తానని తెలిపారు.

## ఎన్టిపిసి బిఎంఎస్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఎన్టీపీసీ రామగుండం జ్యోతినగర్ టౌన్‌షిప్‌లోని గుర్తింపు యూనియన్ భారతీయ మజ్దూర్ సంఘ్ కార్యాలయంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. సాగర్ రాజు పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విశ్వకర్మను సృష్టికి మూలకర్తగా, శిల్పకళకు ఆద్యుడిగా భావిస్తూ కార్మికులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న కార్మికులు, సాంకేతిక నిపుణులు, శిల్పులు తమ వృత్తి నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకుంటూ సంస్థ పురోగతిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.కార్మికుల శ్రమ, నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానమే పారిశ్రామిక అభివృద్ధికి ప్రధాన బలమని తెలిపారు. కార్యక్రమంలో కె. భాస్కర్ రెడ్డి, జి. కొమురయ్య, జి. మహేష్, డి. నరసింహారెడ్డి, రాయమల్లు, సిహెచ్. సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, వైవిధ్యంపై జాతీయ సదస్సు

- విద్యార్థుల్లో నైతిక విలువలు, మానవత్వాన్ని పెంపొందించాలి: డా. సాదిక్ పాషా




జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : తెలంగాణ సంస్కృతి, సాహిత్యం, వైవిధ్యంపై పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ యూపీఎస్ దుర్గయ్యపల్లె పాఠశాల ఉపాధ్యాయుడు డా. సాదిక్ పాషా జాతీయస్థాయి సదస్సులో ప్రసంగించారు. హైదరాబాద్‌లో గురువారం భారత ప్రభుత్వ సాంస్కృతిక వనరులు, శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో నూతన విద్యా విధానం--2020లో భాగంగా 'మన సంస్కృతి.. మన వైవిధ్యం' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులతో సదస్సు వైవిధ్యభరితంగా సాగింది. బీహార్, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, గోవా, అస్సాం తదితర రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని ఆయా ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు, సాంస్కృతిక వైవిధ్యంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా డా. సాదిక్ పాషా మాట్లాడుతూ సంస్కృతి దేశ మనుగడకు పునాది వంటిదని పేర్కొన్నారు. భిన్న భాషలు, సంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానాలు ఉన్నప్పటికీ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. వైవిధ్యమే భారతీయ సంస్కృతికి ప్రత్యేకతను చేకూరుస్తోందని తెలిపారు.విద్యార్థులకు చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యం, కళలు, వారసత్వ సంపదపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా వారిలో నైతిక విలువలు, మానవత్వం, సామాజిక బాధ్యత, పరస్పర గౌరవం వంటి సుగుణాలు పెంపొందుతాయని చెప్పారు. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడి భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.తెలంగాణ ప్రత్యేక సంస్కృతి, సాహిత్యం, వైవిధ్యాన్ని జాతీయస్థాయిలో పరిచయం చేసే ఉద్దేశంతో తాను చేపట్టిన ప్రాజెక్టును భారత ప్రభుత్వ సాంస్కృతిక వనరులు, శిక్షణ కేంద్రం అందజేసిందని డా. సాదిక్ పాషా తెలిపారు. తెలంగాణకు ప్రత్యేకమైన సాంస్కృతిక వారసత్వాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేయడంతో పాటు విద్యార్థుల్లో తమ మూలాలు, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు.

# ఎన్టిపిసి ప్లాంట్లో ఘనంగా శ్రీ విశ్వకర్మ పూజలు





జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టు ప్రాంగణాల్లో గురువారం శ్రీ విశ్వకర్మ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలతో పాటు హోమాన్ని నిర్వహించారు. ప్రాజెక్టు కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని శ్రీ విశ్వకర్మను భక్తిశ్రద్ధలతో పూజించారు. సిహెచ్పి డోజర్ సెక్షన్ లో ఈ పూజలు మరింత ఘనంగా నిర్వహించారు. పూజారి వామన శర్మ హోమం తో పాటు పూజలు చేశారు.ప్రాజెక్టు పరిధిలోని పనులు సురక్షితంగా, విజయవంతంగా సాగడంతోపాటు సుఖసంతోషాలు, సిరిసంపదలు చేకూరాలని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పారిశ్రామిక రంగంలో కీలక పాత్ర పోషించే యంత్రాలు, పరికరాలకు అధిదేవతగా భావించే శ్రీ విశ్వకర్మను పూజించడం ద్వారా పనుల్లో నైపుణ్యం, భద్రత, అభివృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ప్రాజెక్టు ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు, సీనియర్ ప్రముఖులు, కాంట్రాక్టు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. అనంతరం భక్తులకు మహాప్రసాదాన్ని పంపిణీ చేయడంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు యూనియన్ నాయకులు కృష్ణయ్య పోగుల స్వామి సందినేని గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



### ఎస్టీ ఉద్యోగుల సంక్షేమంపై ఎన్టిపిసి లోసమగ్ర సమీక్ష

# ప్లాంట్ సందర్శించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు





జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం, రాజ్యాంగపరమైన హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్ విధానం అమలు, ఉద్యోగుల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు జతోతు హుస్సేన్ సమీక్షించారు. గురువారం ఆయన ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి అధికారులు, ఎస్టీ ఉద్యోగులు, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులతో సమావేశమయ్యారు.కమిషన్ సభ్యుడితో పాటు డైరెక్టర్ డాక్టర్ పి. కల్యాణ్‌రెడ్డి, ఇతర అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఎన్టీపీసీ రామగుండం,



తెలంగాణ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రాజెక్టు అధిపతి చందన్ కుమార్ సామంత, ఉన్నతాధికారులు వారికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎన్టీపీసీ యాజమాన్యం ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ



చర్యలు, రిజర్వేషన్ నిబంధనల అమలు, శిక్షణ--నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అనుసరిస్తున్న విధానాలను కమిషన్ సభ్యులకు వివరించింది. గిరిజనులు, పరిసర ప్రాంతాల ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలపై కూడా వివరించారు.అనంతరం ఎస్టీ ఉద్యోగులు, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులతో జతోతు హుస్సేన్ సమావేశమై వారి అభిప్రాయాలు, సూచనలు, సమస్యలను తెలుసుకున్నారు. షెడ్యూల్డ్ తెగల రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంతో పాటు, వారి సంక్షేమం, అభివృద్ధి, సాధికారత కోసం ప్రభుత్వ మార్గదర్శకాలను సమర్థంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.అనంతరం కమిషన్ ప్రతినిధులు ఎన్టీపీసీ తెలంగాణ విద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉత్పత్తి, కేంద్రం కార్యకలాపాలను పరిశీలించారు.ఎస్టీ ఉద్యోగులకు సమాన అవకాశాలు కల్పించడం, సమ్మిళితమైన పని వాతావరణాన్ని కొనసాగించడం, వారి సంక్షేమం, అభివృద్ధికి అవసరమైన చర్యలను బలోపేతం చేయడంలో ఎన్టీపీసీ కట్టుబడి ఉందని యాజమాన్యం స్పష్టం చేసింది. కమిషన్, ఎన్టీపీసీ యాజమాన్యం మధ్య జరిగిన సమావేశం ఉద్యోగులు, గిరిజన సమాజాల సంక్షేమం, అభివృద్ధి, సాధికారతకు సంబంధించి నిర్మాణాత్మక చర్చతో ముగిసింది.



## అకాల మరణానికి పిఆర్టియు టిఎస్ ఆర్థిక సహాయం



నేరేడుచర్ల, సెప్టెంబర్ 17: అక్షరం న్యూస్: నేరేడుచర్ల మండలం చింతబండ ప్రాథమిక పాఠశాలలో ఐఈఆర్‌పీగా పనిచేస్తున్న వెంకటరమణ భర్త అకాల మరణం పట్ల పిఆర్టియు టిఎస్ నేరేడుచర్ల మండల శాఖ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తూ మండల శాఖ తరఫున రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని మండల అధ్యక్షులు మూలగుండ్ల వెంకట్‌రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. బాలు నాయక్, పెంచికల్‌దిన్నె కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాసరావు, పిఆర్టియు రాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డి. శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, మండల మాజీ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, జిల్లా నాయకులు చందమల్ల వెంకన్న, కీసర ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు డి. నాగయ్య, సునీత పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 17: అక్షరం న్యూస్

నేరేడుచర్ల పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో గురువారం విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు దేవులపల్లి జనార్ధనచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించిన అనంతరం విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, సంఘం మాజీ అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య, సరోజు సీతారాములు, దేవులపల్లి శంకరాచారి, తునికిపాటి మల్లాచారి, ఉద్దోజు పోతులూరిచారి, శ్రీనివాసచారి, మాదూరి కృష్ణయ్య, మట్టాచారి, ఆకారపు అమృతచారి, తునికిపాటి జగన్నాథచారి, ఉరిమిళ్ల రామ్మూర్తి, ఉపేంద్రచారి, వీరబ్రహ్మం, కార్పెంటర్ యూనియన్ నాయకులు వజ్రాల లింగాచారి, లంకెలపల్లి శంకరాచారి, శీలోజు సురేంద్రచారి, సరోజు వెంకటేశ్వర్లు, పవన్‌చారి, కటికం వెంకన్న, శ్రీరామాచార్య, వెంకటాచారి తదితర విశ్వబ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవంలో సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పు కళాబృందం అదరగొట్టింది



సూర్యాపేట/హుజూర్‌నగర్, సెప్టెంబర్ 17: అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర 79వ విమోచన దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పు కళాబృందం అద్భుతమైన విన్యాసాలతో ప్రదర్శన ఇచ్చింది.అకాడమీ డైరెక్టర్ డప్పు సతీష్ అమరవరపు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 50 మంది మహిళా డప్పు కళాకారులు సోమవారం సికింద్రాబాద్ చేరుకున్నారు. సోమ, మంగళ, బుధవారాల్లో సాధన చేసిన అనంతరం గురువారం జరిగిన విమోచన దినోత్సవ వేడుకల్లో కళ్లు చెదిరే డప్పు విన్యాసాలతో ప్రదర్శన ఇచ్చారు.కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్తో పాటు అధికారులు హాజరయ్యారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అప్పన్నపేట, పొనుగోడు, హనుమంతులగూడెం, పరెడ్డిగూడెం, దిర్శించర్ల, శ్రీనివాసపురం, గానుగబండ, కల్మల్‌చెర్వు తదితర గ్రామాలకు చెందిన కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. డప్పు కళాబృందం ప్రదర్శనకు ప్రశంసలు లభించాయని సతీష్ తెలిపారు.

## అరెస్ట్ చేసి చేతులు దులుపుకోవడం కాదు ఉపా చట్టం నమోదు చేయాలి

- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.



భద్రాద్రి కొత్తగూడెం / చుంచుపల్లి / సెప్టెంబర్ 17 / అక్షరం న్యూస్ – : హమారా ప్రసాద్ ను తూతూ మంత్రంగా అరెస్ట్ చేసి చేతులు దులుపుకోవడం కాదని, అతనిపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని ఫంక్షన్ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అంబేద్కర్ ని ప్రపంచమంతా మేధావిగా గుర్తించి ఆయన జయంతిని వరల్డ్ నాలెడ్జి డే గా ప్రకటిస్తే అటువంటి మహనీయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ,అంబేద్కర్ పై కల్పిత నాయకుడు పుస్తకాన్ని 18వ తేదీన ఆవిష్కరణ చేస్తానని ప్రకటించిన హమారా ప్రసాద పై గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో అంబేద్కర్ వాదులు రాజకీయ పార్టీల నాయకులు పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినా ప్రభుత్వం ముందే అరెస్టు చేయకపోవడం వల్ల సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కల్పిత నాయకుడు పుస్తక ఆవిష్కరణకు పూనుకున్నాడని, ప్రభుత్వ అండదండలు లేకుండానే ఇంత సాహసానికి పూనుకున్నాడా అని ప్రశ్నించారు ఇన్ని రోజులు అరెస్ట్ చేయకుండా ఇప్పుడు ప్రభుత్వం అరెస్ట్ చేయడం కాదని అతనిపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేసి బెయిల్ రాకుండా చేయాలని అంబేద్కర్ పై హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్,బీజేపీ మతోన్మాదులు హమారా ప్రసాద్ తో అంబేద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడిస్తుంది వాస్తవం కదా అని నిలదీశారు. నిజంగా బీజేపీ వారికి సంబంధం లేకపోతే హమారా ప్రసాద్ అంశంపై మౌనంగా ఎందుకు ఉంటున్నారు బహుజన సమాజానికి సమాధానం చెప్పాలన్నారు. అంబేద్కర్ జీవించి ఉంటే గాడ్సే గాంధీని కాల్చిన విధంగా తాను అంబేద్కర్ ను చంపేవాడిని అని వ్యాఖ్యలు చేసినా ప్రభుత్వం ఎందుకు ఊపా చట్టం కింద కేసు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు.జైభీమ్ రావ్ భారత్ పార్టీ ప్రజా సంఘాల నుండి వస్తున్న వ్యతిరేకతతో ప్రభుత్వం అరెస్ట్ చేసినట్టు సమాచారం ఉందని అరెస్ట్ చేసిన హమారా ప్రసాద్ కు బెయిల్ రాకుండా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, కిరణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు





- కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా గారికి అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ కమిషనర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, కమిషనరేట్ కార్యాలయ భవనం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతంతో పాటు రాష్ట్ర గీతం లి"జయ జయహే తెలంగాణ"లిను ఆలపించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలందరికీ ఎంతో ప్రాముఖ్యత కలిగిన చారిత్రక దినమని పేర్కొన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం తెలంగాణ ప్రాంతం ప్రజాపాలనలోకి వచ్చిన సెప్టెంబర్ 17వ తేదీకి చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు.ఇదే రోజున అప్పటి నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రాంతం భారత యూనియన్‌లో విలీనమై,సమగ్ర భారతదేశంలో అంతర్భాగంగా మారిందన్నారు.ఈ చారిత్రక పరిణామం కోసం నాడు ఎన్నో త్యాగాలు, బలిదానాలు చేసిన వారందరినీ ఈ సందర్భంగా గౌరవంగా స్మరించుకోవాలని తెలిపారు.వారి త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేసేలా ప్రోత్సహించాలని సూచించారు.

పోలీస్ శాఖ తరపున ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారికి భద్రత, సౌకర్యాలు కల్పించడం, శాంతిభద్రతలను మరింత పటిష్టంగా పరిరక్షించడం తమ ప్రధాన బాధ్యత అని పోలీస్ కమిషనర్ తెలిపారు.ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందన్నారు.

సెప్టెంబర్ 17 సందర్భంగా ఈ స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసుకుని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందిస్తూ, శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ,రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్,ప్రవీణ్ కుమార్,టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు,ఏవో శ్రీనివాస్, ఆర్ఐలు మల్లేశం, దామోదర్,రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు,రామగుండం సీఐ కృష్ణ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు,సీపీఓ సిబ్బంది,వివిధ విభాగాల సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, ప్రత్యేక బృందాల సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి.
- 5,982 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.135 కోట్ల ఆర్థిక సహాయం
- రూ.82 కోట్లతో నాలుగు వరుసల పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు.
- ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 17 / అక్షరం న్యూస్ –:

ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుందని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, పారదర్శక పాలనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పెద్దపల్లి ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వందేమాతరం ఆలాపన అనంతరం ప్రభుత్వ విప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ బలోపేతం, యువతకు ఉద్యోగాలు--నైపుణ్య శిక్షణ, విద్యా--వైద్య రంగాల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు. పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తూ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి ప్రతి వర్గం అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు.

### ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం...

ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో జిల్లాకు మంజూరైన 7,199 ఇళ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇళ్ల నిర్మాణాల పురోగతి ఆధారంగా ఇప్పటివరకు 5,982 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.135 కోట్ల ఆర్థిక సహాయం జమ చేశామని చెప్పారు.

### విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ఉచిత అల్పాహారం.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ఉచిత అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇందులో భాగంగా మంథనిలో రూ.7.50 కోట్ల వ్యయంతో కేంద్రీకృత వంటశాలను ఏర్పాటు చేసి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారని చెప్పారు. హరే రామ ట్రస్టు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వంటశాల ద్వారా 694 ప్రభుత్వ పాఠశాలలు, 17 జూనియర్ కళాశాలల్లోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువుపై మరింత దృష్టి సారించేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహిస్తూ నంది మేడారంలో రూ.51.28 కోట్లతో 7,682 కిలోవాట్ల సోలార్ మోడల్ ప్రాజెక్టు, పీఎం సూర్య ఘర్ ద్వారా 1,517 సోలార్ కనెక్షన్లు, పీఎం--కుసుమ్ ద్వారా 9.50 మెగావాట్ల ప్రాజెక్టులకు చర్యలు చేపట్టామని ప్రభుత్వ విప్ తెలిపారు.



### వైద్య రంగంలో మెరుగైన సేవలు...

ఆరోగ్యశ్రీ ద్వారా 48,188 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.120.56 కోట్ల లబ్ధి చేకూర్చామని ప్రభుత్వ విప్ తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల్లో 100 శాతం లక్ష్యాన్ని సాధించామని చెప్పారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 4,969 మంది మహిళలకు, అసంక్రామిక వ్యాధుల స్క్రీనింగ్‌లో 3.01 లక్షల మందికి పరీక్షలు నిర్వహించామని తెలిపారు.108, 102 సేవల ద్వారా 24 వేల మందికి పైగా అత్యవసర రవాణా సేవలు అందించామని చెప్పారు.

### మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట...

గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ హ్యామ్ మొదటి దశలో సుమారు 141 కిలోమీటర్ల మేర 44 రహదారి పనులు చేపడుతోందని ప్రభుత్వ విప్ తెలిపారు. రూ.5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశామని చెప్పారు.

### పెద్దపల్లి ప్రజల చిరకాల కల బస్ డిపో...

పెద్దపల్లి ప్రజల దశాబ్దాల కల అయిన ఆర్టీసీ బస్ డిపోను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ప్రభుత్వ విప్ అన్నారు. బస్ డిపో నిర్మాణానికి ఆర్టీసీ రూ.8.40 కోట్లు మంజూరు చేసిందని, పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలోనే నిర్మాణాన్ని పూర్తి చేసి పెద్దపల్లి ప్రజలకు బస్ డిపోను అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు.

రూ.82 కోట్లతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు...

పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి రూ.82 కోట్లు మంజూరు చేశారని ప్రభుత్వ విప్ తెలిపారు. నాలుగు వరుసలుగా, సెంట్రల్ లైటింగ్‌తో నిర్మించనున్న ఈ బైపాస్ రోడ్డు పట్టణ ట్రాఫిక్ రద్దీని తగ్గించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించనుందని చెప్పారు.

### పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊతం...

పెద్దపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తూ టీజీఐపాస్ ద్వారా 31 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి రూ.17.75 కోట్ల పెట్టుబడులతో 346 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేశామని ప్రభుత్వ విప్ తెలిపారు. టీ--ఐడియా, టీ--ప్రైడ్ పథకాల కింద 24 పరిశ్రమలకు రూ.4.49 కోట్ల సబ్సిడీ, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా 29 యూనిట్లకు రూ.1.19 కోట్ల సబ్సిడీ అందించామని చెప్పారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు మంథని మండలంలో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్లగ్ అండ్ ప్లే గార్మెంటింగ్ యూనిట్ల కోసం కేటాయించామని తెలిపారు. డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు.ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషితో కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో పెద్దపల్లి జిల్లాకు వచ్చిందని ప్రభుత్వ విప్ తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించామని చెప్పారు. ఈ పరిశ్రమతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పెద్దపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి కీలకంగా మారనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.శ్రీరాములు, డీసీపీ రాంరెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, ఆర్డీఓ బి. గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, ఏసిపి జి. కృష్ణ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

•జెండా ఆవిష్కరించిన సర్పంచ్ కుంజా వినోద్
•గ్రామీణాభివృద్ధే ధ్యేయంగా




ములకలపల్లి, సెప్టెంబర్ 17

ములకలపల్లి మండలం జగన్నాథపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంజా వినోద్ ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.?అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజల సంక్షేమం గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందేలా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.?గ్రామ సర్వతోముఖాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని సర్పంచ్ వినోద్ పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు, స్థానిక ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జలగం మాధవి, పంచాయతీ కార్యదర్శి సునీష్, అంగన్వాడీ టీచర్ సంధ్య, వివిధ వార్డుల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 17: అక్షరం న్యూస్:

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని నేరేడుచర్ల పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోణతం వెంకటరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిన్నబోయిన నాగరాజు, వైస్ చైర్మన్ నూకల సందీప్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మాజీ చైర్మన్లు, పార్టీ నాయకులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించారనేది పచ్చి అబద్ధం

**కొలిపాక శ్రీనివాస్ నుండి నాకు ప్రాణహాని ఉంది...గాజుల నాగభూషణం.**



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 17 / అక్షరం న్యూస్ –:

అరబెల్లి శారదకు చెందిన ఎకరం భూమి విక్రయ వ్యవహారంలో తాను మధ్యవర్తిగా వ్యవహరించి క్రయవిక్రయాలు పూర్తి చేయించినప్పటికీ,తనకు రావాల్సిన రూ. 5 లక్షల కమీషన్ డబ్బులు ఇవ్వకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారి కొలిపాక శ్రీనివాస్ తీవ్రంగా వేధిస్తూ మోసం చేస్తున్నారని పెద్దపల్లి విద్యానగర్‌కు చెందిన గాజుల నాగభూషణం గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్ర ఆరోపణలు చేశారు.పెద్దపల్లి మండలం పెద్దకల్వల వెంచర్ వివాదంలో ఇతరులపై అబద్ధపు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని శ్రీనివాస్ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడని,అయితే అలాంటి అబద్ధపు కేసుల్లో ఇరుక్కునేందుకు తాను పూర్తిగా నిరాకరించి పక్కకు తప్పుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురై తన కమీషన్ సొమ్మును ఆపేసి, నీకు రూపాయి కూడా ఇవ్వను,ఏ ఎమ్మెల్యే లేదా పోలీస్ అధికారులకు చెప్పుకుంటావో చెప్పుకో అంటూ తీవ్రంగా బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రెస్ మీట్‌లో కొందరు వ్యక్తులు పెద్దపల్లి సీఐ పై చేసిన కులం పేరుతో దూషించారనే ఆరోపణలు పూర్తి అబద్ధమని, పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, కేవలం బాధ్యులను మాత్రమే తన చాంబర్ లోపలికి రావాలని కోరారని, ఈ విషయమై సీసీటీవీ ఫుటేజ్ తనిఖీ చేసి నిజానిజాలు తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు.అయినా కానీ సీఐ పైన నాతో బలవంతగా అబద్ధపు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని శ్రీనివాస్ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడని,ఇందుకుగాను నేను తాను పూర్తిగా నిరాకరించానని పేర్కొన్నారు. తాను ఏ రాజకీయ పార్టీ తరపున గానీ, పోలీస్ అధికారుల తరపున గానీ రాకుండా కేవలం కూలి పని చేసుకునే సామాన్యుడిగా తనకు జరిగిన అన్యాయాన్ని వెళ్లగక్కేందుకే వచ్చానని, కమీషన్ డబ్బులు ఇవ్వకపోగా తనను చంపుతానని కొలిపాక శ్రీనివాస్, అతని అనుచరులు బహిరంగంగా బెదిరిస్తున్నందున తనకు, తన కుటుంబానికి తీవ్ర ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ, పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# ప్రాణం కంటే ఏ సమస్య పెద్దది కాదు

**సమస్యలను ఎదురించడమే నిజమైన గెలుపు.**

(మహమ్మద్ యూసుఫ్ అలీ )



అక్షరాల వెలుగులో ఎదగాల్సిన ఒక విద్యావంతురాలి జీవితం, ప్రేమ అనే భ్రమల సుడిగుండంలో చిక్కుకుని, గడ్డి మందు రూపంలో విషాదాంతమవ్వడం ఎంతో బాధాకరం. బి.టెక్ చదివి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన తాండ్ర అక్షిత రాణి అనే యువతి, ఇద్దరు యువకులతో ముడిపడిన సంబంధాల త్రికోణంలో నలిగిపోయి ప్రాణాలు తీసుకోవడం కేవలం ఒక వ్యక్తిగత విషాదం కాదు. అది మానసికంగా బలహీనమైన యువత పడుతున్న వేదనకు అద్దం పడుతున్న దారుణ దృశ్యం. ఇక్కడ దోషులు ఇద్దరిలో ఎవరు అనేది ప్రశ్న కాదు. అసలు విద్యావంతులైన యువత ఎందుకింత మానసికంగా బలహీనమైపోతున్నారు అనేది అసలైన ప్రశ్న! జీవితంలో ఎదురయ్యే చిన్నపాటి సమస్యలను కూడా తట్టుకునే 'భావోద్వేగ పరిపక్వత' ఏమైపోతోంది అనేది అంతర్మధనం చేసుకోవాల్సిన విషయం. మన విద్యావ్యవస్థ ఇంజనీరింగ్ కోడింగ్‌లు, సాంకేతిక పాఠాలు, రేటింగ్‌లు, ప్యాకేజీలను నేర్పుతోంది కానీ, జీవితాన్ని ఎలా జీవించాలో నేర్పడం లేదు. క్లాస్‌రూమ్‌లలో సంక్షోభ నిర్వహణ గురించి చదివే విద్యార్థులు, తమ సొంత జీవితంలో చిన్న సంక్షోభం రాగానే కుప్పకూలి పోతున్నారు. తిరస్కారాన్ని, మోసాన్ని లేదా వైఫల్యాన్ని తట్టుకునే సహనం నేటి యువతలో తగ్గిపోతోంది. జీవితం అంటే కేవలం గెలుపు, సంతోషం మాత్రమే కాదు నష్టాలు, కష్టాలు కూడా అందులో భాగమేనని విషయాన్ని మన చదువులు బోధించలేకపోతున్నాయి. చరిత్ర తిరగేస్తే కన్న కష్టాలు, ఊహించని వైకల్యాలు, నమ్మకద్రోహాలు ఎదురైనా కొండంత మనోధైర్యంతో పోరాడి విజయం సాధించిన మహనీయులు మనకు కనిపిస్తారు. రైలు ప్రమాదంలో కాలు కోల్పోయి, దొంగల దాడిలో ప్రాణాపాయ స్థితికి చేరుకున్న అరుణిమ సిన్హా ఆ దారుణ విషాదాన్ని జయించి కృత్రిమ కాలుతో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. పేదరికం, ఒంటరితనం, చిన్నతనంలోనే అపారమైన కష్టాలను ఎదుర్కొని, పేపర్ అమ్ముకుంటూ చదివిన ఏ.పి.జె. అబ్దుల్ కలాం దేశ అత్యున్నత రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు. వైకల్యాన్ని, సమాజపు హేళనలను తట్టుకుని అంధుడైన శ్రీకాంత్ బొల్లా నేడు వేల కోట్ల రూపాయల పరిశ్రమలు స్థాపించి, వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వీరంతా సమస్యలు వచ్చాయని పారిపోలేదు, కష్టాలనే తమ విజయానికి మెట్లుగా మార్చుకున్నారు. స్మార్ట్‌ఫోన్ యుగంలో ప్రతిదీ ఒక క్లిక్‌తో దొరికినట్లే, సమస్యలకు కూడా తక్షణ పరిష్కారం కావాలని నేటి యువత భావిస్తోంది. ఆవేశంలో తీసుకునే తీవ్ర నిర్ణయమే లోకానికి సమాధానమని పొరబడుతున్నారు. మోసపోయానని తెలిసినప్పుడు లేదా సమాజంలో అవమానం జరుగుతుందేమోనన్న భయం ఆవహించినప్పుడు, దానిని ధైర్యంగా ఎదుర్కొనే బదులు పారిపోవడానికి మార్గంగా ఆత్మహత్యను ఎంచుకుంటున్నారు. మనసులోని వ్యథను కనీసం తల్లిదండ్రుల వద్దో, నమ్మకమైన వ్యక్తుల వద్దో స్పష్టంగా చెప్పగలిగే వాతావరణం, ఆత్మీయత ఇంట్లో లభించకపోవడం వల్ల ఒంటరితనంతో కుమిలిపోతున్నారు.ఏదో జరిగిందని అక్కడికే జీవితం ఆగిపోయిందనే మానసిక బలహీనతతో అక్షిత రాణి తనను తాను అంతం చేసుకుని ఈ లోకం నుంచి వెళ్ళిపోయింది. ఆమె చావుకు కారణాలు వెలికి తీసి చట్టం తన పని తాను చేసుకుంటుంది. కొంత ముందుగానో, ఆలస్యంగానో దోషులు ఎవరో బయటికి వస్తారు, ఆ బాధ్యత పోలీసులపై ఉంది. కానీ ఇక్కడ విషయం చట్టం, పోలీసులు కాదు. యువతరం తీసుకుంటున్న తొందరపాటు నిర్ణయాలు, అర్ధాంతరంగా జీవితాలను ముగించుకోవాలనే ఆలోచనలు, కని పెంచి పోషించి ఎన్నో ఆశలు పెట్టుకున్న కన్నవాళ్ల వేదన ఏమవుతుందనే కనీస ఆలోచన కూడా చేయకపోవడం బాధ్యతారాహిత్యం.డిగ్రీలు, మార్కులు ఎంత ముఖ్యమో, జీవితంలో ఎదురయ్యే వైఫల్యాలను, నమ్మకద్రోహాలను తట్టుకుని నిలబడే 'మానసిక దృఢత్వం' కూడా అంతే ముఖ్యం. మిమ్మల్ని మోసం చేసిన వారికి శిక్ష పడాలన్నా, మీకు జరిగిన అన్యాయానికి న్యాయం జరగాలన్నా మీరు జీవించి ఉండి ధైర్యంగా పోరాడాలి.విఫలమైన స్థానం నుంచే గెలుపు ప్రయాణాన్ని ప్రారంభించాలి. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు కేవలం పిల్లల గ్రేడ్ల పైనే కాకుండా, వారి మానసిక ఆరోగ్యంపై, జీవితంలో ఎదురయ్యే తుఫానులను తట్టుకునే మనోధైర్యాన్ని నూరిపోయాల్సిన సమయం ఇది. కష్టాలు, సవాళ్లు ఎదురైనప్పుడు అరుణిమ సిన్హా, అబ్దుల్ కలాం వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి. సమస్య ఎంత పెద్దదైనా ధైర్యంతో ఎదుర్కొని, ఓటమిని గెలుపుగా మార్చుకోవడమే యువతరం సాధించాల్సిన అసలైన విజయం.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సింగరేణిలో జెండా ఆవిష్కరణ




జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఏరియా--1 జీఎం కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ఏరియా--1 ఎస్.ఓ.టు జీఎం కె. చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, సమష్టి కృషి ఎంతో ముఖ్యమని అన్నారు.అలాగే విశ్వకర్మ జయంతి సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు మరియు సింగరేణి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.సింగరేణి సంస్థ అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని, ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ స్ఫూర్తితో సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ, విశ్వకర్మ జయంతి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, అధికారుల సంఘం ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఏఐటియుసి నాయకురాలు శ్రీమతి పద్మ, డీవైపీఎం వేణు,ఏరియా సర్వే అధికారి లక్ష్మిరాజం, ఇంటర్నల్ ఆడిట్ అధికారి మోహన్ రావు, డీజీఎం ఫైనాన్స్ శ్రీమతి ధనలక్ష్మి బాయి, మరియు ఇతర విభాగాల అధిపతులు స్టాఫ్ పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు సహాయ పరికరాల గుర్తింపు శిబిరం

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన సహాయ పరికరాలను గుర్తించి అందించేందుకు పెద్దపల్లిలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించనున్నట్లు రామగుండం మండల విద్యాశాఖ అధికారి జింక మల్లేశం తెలిపారు.సెప్టెంబర్ 18న పెద్దపల్లి పట్టణంలోని అమర్‌నగర్ సిరి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9.30 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. 18 సంవత్సరాల లోపు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు శిబిరానికి హాజరై తమకు అవసరమైన సహాయ పరికరాల గుర్తింపు, అందజేతకు సంబంధించిన సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శిబిరానికి వచ్చే విద్యార్థులు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్య శాతం ఉన్న వైకల్య ధ్రువపత్రం, ఆదాయ ధ్రువపత్రం లేదా రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు తీసుకురావాలని తెలిపారు. రేషన్‌కార్డులో ఆధార్ వివరాలు నమోదై ఉన్న విద్యార్థులు ప్రత్యేకంగా ఆదాయ ధ్రువపత్రం తీసుకురావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నిర్ణీత సమయంలో శిబిరానికి హాజరు కావాలని విద్యాశాఖ అధికారులు కోరారు.

## వెయ్యి కోట్ల రూపాయలతో రామగుండం నగరపాలక సంస్థలు అభివృద్ధి పనులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వెయ్యి రోజుల ప్రజా పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంలో ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ చొరవతో వెయ్యి కోట్ల రూపాయలతో రామగుండం లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ 56 వ డివిజన్ ద్వారకా నగర్ లో గురువారం రూ 30.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన భూగర్భ నీటి కాలువల నిర్మాణపు పనులను డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ కొమ్ము స్వప్న వేణుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం కు ఎం ఎల్ ఎ నిధులు మంజూరు చేయిస్తుండగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏళ్ల తరబడి డివిజన్ లలో పేరుకుపోయిన సమస్యలన్నిటినీ ఒక్కటొక్కటిగా పరిష్కరిస్తున్నామని అన్నారు. దశాబ్దాల క్రితం వేసిన యు జి డి పైప్ లతో తరచుగా సమస్య తలెత్తుతున్న నేపథ్యంలో స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని కార్పొరేటర్ అభ్యర్థన మేరకు కొత్తగా భూగర్భ నీటి కాలువల నిర్మాణానికి శ్రీ కారం చుట్టడం జరిగిందని అన్నారు. వారం రోజుల్లో నాణ్యతతో పనులు పూర్తి చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కార్పొరేటర్లు కౌటశీ సతీష్ , దొంత శ్రీనివాస్ , ముస్తాఫా , గట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు ఎం ఎల్ ఎ గా రాజ్ ఠాకూర్ ఎన్నికైన తరువాతనే ఎన్ టి పి సి ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి జరుగుతున్నదని నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు . ముప్పది మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీ లో ఎన్ టి పి సి -- సి ఎస్ ఆర్ నిధులు రూ 35.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి సి రోడ్డు నిర్మాణ పనులను డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ మెరుగు భూలక్ష్మి తో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్ టి పి సి -- సి ఎస్ ఆర్ నిధులు ప్రభావిత ప్రాంతాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళేవని అన్నారు. యాభయ్ ఏళ్ల క్రితం ఎన్ టి పి సి ప్రభావిత ప్రాంతాలలో జరగాల్సిన అభివృద్ధి ఇప్పుడు జరుగుతున్నదని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ఒక నిర్దిష్ట ప్రణాళిక తో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఆయన నిర్దేశ్యశీ లో అత్యంత నాణ్యతతో పనులు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు వేస్తున్న రోడ్లు కనీసం ముప్పది ఏళ్ల పాటు మన్నికగా నిలిచి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వడ్లూరి రవి , గట్ల రమేష్ , ముస్తాఫా నగర పాలక సంస్థ ఎ ఇ మీర్ , నాయకులు పెద్దంపేట్ శంకర్ , తిప్పారపు శ్రీనివాస్ , అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన బిజెపి నాయకులు

ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్ఓదెల మండల కేంద్రంలో బిజెపి అనుబంధ సేవా సంకల్ప అభియాన్ మండల కన్వీనర్ తీర్థాల కుమార్ మరియు కోకన్వీనర్ శాతళ్ల కుమార్ రామినేని రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా తీర్థాల కుమార్ మాట్లాడుతూ నైజాం రజాకర్ల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరులను స్మరించుకుని నివాళులర్పించుకోవడం జరిగిందని సెప్టెంబర్ 17వ తెలంగాణ



చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన రోజని అన్నారు 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైన నేపథ్యంలో ఈరోజును పురస్కరించుకొని ప్రతి తరానికి తెలియ జేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోబీజేపీ ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం ఓదెల 1 వార్డ్ మెంబర్ రాచర్ల అశోక్ ధాత రాకేష్ వంగరి చందు ఎంబడి కుమార్ ఎంబడి రాజు రామినేని సతీష్ క్యాతం సాయి బుద్దె శ్రీకాంత్ పవన్ అర్జున్ పాల్గొన్నారు.

## రామగుండంను ఆదర్శం మున్సిపల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దాలి.. మేయర్ మహంకాళి స్వామి



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అధికారులు , ప్రజా ప్రతినిధుల సమన్వయంతో రామగుండంను ఆదర్శ మునిసిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతున్నామని నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల వీరోచిత పోరాటం , అమర వీరుల త్యాగాల ఫలితంగా సెప్టెంబర్ 17 , 1948 న రాచరికం వీడి ప్రజాస్వామ్యం లోకి తెలంగాణ ప్రాంతం అడుగుపెట్టిన సందర్భం పురస్కరించుకొని ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతున్నదని అన్నారు. ప్రజల ఆత్మ గౌరవానికి పట్టం కడుతూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వం ఇటీవల దిగ్విజయంగా వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. అధికారం వచ్చిందని కార్యాలయం లో కూర్చోకుండా ప్రతి డివిజన్ లో పర్యటిస్తూ , ప్రజల మధ్య ఉంటూ , ప్రజలకు ఏమి అవసరమో తెలుసుకుంటూ ప్రజా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గత మూడేళ్ళ కాలంలో ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో రామగుండంలో అభివృద్ధి పనులు నిర్విఘ్నశీగా కొనసాగుతుండడంతో పాటు ఒక ప్రదాన వ్యాపార , విద్యా , వైద్య కేంద్రంగా ఎదుగుతున్నదని అన్నారు. ఈ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కార్పొరేటర్లు రేణికుశీట్ల నిర్మల , బాలసాని తిరుపతి , గట్ల రమేష్ , చిదురాల నాగరాజు , ముస్తాఫా , డేవిడ్ రాజు , వడ్లూరి రవి , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతి స్వరూప్ ,టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , నాయకులు తిప్పారపు శ్రీనివాస్ , గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌సీఐ అమర కార్మికులకు ఘన శ్రద్ధాంజలి

- యజమాన్యమే కార్యక్రమాన్ని నిర్వహించాలి



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఎఫ్‌సీఐ కర్మాగారంలో విషవాయువు లీకేజీ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమర కార్మికులకు శుక్రవారం ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆర్ఎఫ్‌సీఎల్ అనుబంధ కార్మిక సంఘం అధ్యక్షుడు, 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము ఆధ్వర్యంలో నాయకులు ఆర్ఎఫ్‌సీఎల్ సర్కిల్‌లోని అమరుల స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1990 సెప్టెంబర్ 17న ఎఫ్‌సీఐ కర్మాగారంలో రెండో షిఫ్ట్‌లో కార్మికులు విధులు నిర్వహిస్తుండగా పైపు నుంచి విషవాయువు లీకైంది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది శాశ్వత ఉద్యోగులు, ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. కార్మికుల త్యాగాలకు గుర్తుగా ఎఫ్‌సీఐ యాజమాన్యం స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేసింది. ఈ విషాద ఘటన జరిగి నేటికి 36 సంవత్సరాలు పూర్తయ్యాయి.ఈ సందర్భంగా నెలకంటి రాము మాట్లాడుతూ, ఎఫ్‌సీఐ అమర కార్మికుల త్యాగాలను ప్రతి ఏటా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నష్టాల్లో కొనసాగిన ఎఫ్‌సీఐ కర్మాగారం 1999లో మూతపడిందని, అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 2015లో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ కర్మాగారాన్ని పునరుద్ధరించారని తెలిపారు. ఎఫ్‌సీఐ కర్మాగారంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యం అధికారికంగా నివాళులర్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేష్, కన్నూరి భాగ్యలక్ష్మి శంకర్, ఆసిఫ్ పాషా, రమా శ్యామ్, వడ్లకొండ మహేందర్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు, ఆర్ఎఫ్‌సీఎల్ కార్మికులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల పునాదులపైనే తెలంగాణ సిద్ధించింది

- కెసిఆర్ పాలనలోనే రైతులకు, ప్రజలకు నిజమైన సంక్షేమం.... కోరు కంటి చందర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో త్రివర్ణ పతాకావిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కొరుకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా కొరుకంటి చందర్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 17న నియోజకవర్గ కేంద్రమైన గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మద్రాస్ రాష్ట్రంలో భాగమైన నాటి రోజుల నుంచి, స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం సాగిన పోరాటాలు, అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిందని గుర్తుచేశారు. మా నీళ్లు, మా నిధులు, మా నియామకాలు అనే ఆకాంక్షలతో సాగిన మలిదశ ఉద్యమంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. ?గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని, ప్రస్తుతం మాత్రం రైతాంగం ఎరువులు, సాగునీరు, విద్యుత్ సమస్యలతో అల్లాడిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ఉద్యమాల గడ్డ అయిన ఈ ప్రాంతం నుంచి మళ్లీ కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో మురళీధర్ రావు, పిటి స్వామి, మేకల సమ్మయ్య యాదవ్, మారుతి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్

ఓదెల మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు ఓదెల తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన తహసిల్దార్ బి వనజా నాయక్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎంపీడీవో అనిల్ రెడ్డి. మండల విద్యా వనరుల కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎంఈఓ వై రమేష్ అదేవిధంగా పలు ప్రభుత్వ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు అంతేకాకుండా పోలీస్ స్టేషన్లో ఎస్సై సనత్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీలో ఆయా గ్రామ సర్పంచులు మరియు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు

## కలల రంగాలపై అవగాహన కార్యక్రమం



ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 17 అక్షరం న్యూస్

ఓదెల మండల మల్లికార్జున సమైక్య కార్యాలయంలో మాడల్ మండల సమైక్య కొరకు మహిళా సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు మహిళలు కలల రంగాన్ని అభివృద్ధి చేసుకొని అటు సంఘాన్ని గ్రామాన్ని ఇటు కుటుంబాన్ని ఆర్థికంగా మహిళలు బలోపేతం అవడం కోసం మహిళల కలల సహకారం అయ్యేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిపిఎం రవి పి ఎమ్ ఎఫ్ ఎమ్ ఈ రాఘవేంద్ర మరియు ఏపీఎం సంపత్ సిఆర్పిలు నాగేంద్ర కాకతీయ అన్ని గ్రామాల వివోఏలు పాల్గొన్నారు

## అతివేగం.. ఆటోను ఢీకొన్న కారు

- నలుగురికి గాయాలు.. ఐదు ద్విచక్ర వాహనాలు ధ్వంసం





సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 17: అక్షరం న్యూస్: నేరేడుచర్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆటోతో పాటు ఐదు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి.పోలీసుల వివరాల ప్రకారం.. రమావత్ బాలకృష్ణ (29) తన ఆటో ౧+ 05ు 5161లో ప్రయాణికులను ఎక్కించుకుని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా నిలిపి ఉంచాడు. అదే సమయంలో నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న ౧+ 05ఙ 6879 కారు డ్రైవర్ బీఎల్ఎన్ శర్మ అతివేగంగా కారు నడుపుతూ అదుపుతప్పి ఆటోను, సమీపంలో ఉన్న ఐదు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ బాలకృష్ణతో పాటు ప్రయాణికులు తక్కెళ్ల సుజాత, తక్కెళ్ల రాకేష్, మీసాల శ్రావణికి గాయాలయ్యాయి. ప్రమాదంలో ఆటో, ఐదు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి.ఘటనపై ఆటో డ్రైవర్ బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరేడుచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్ఐ సీహెచ్. గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు.

## తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే. రాజన్న పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటిస్తూ గురువారం గోదావరిఖనిలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు.ఈ సందర్భంగా కే. రాజన్న మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 నుంచి 1951 వరకు సాగిందన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన ఈ పోరాటంలో సుమారు 3 వేల గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచినట్లు తెలిపారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన పోరాటంలో సుమారు 4 వేల మంది అమరులయ్యారని పేర్కొన్నారు. భూస్వాముల అరాచకం, వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా ప్రజలు వీరోచితంగా పోరాడారని, ఈ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని గుర్తుచేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పక్కదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాజన్న విమర్శించారు. అమరుల త్యాగాలను, ప్రజా పోరాటాల చరిత్రను వక్రీకరిస్తూ సెప్టెంబర్ 17ను విలీన దినం, విమోచన దినంగా పాలకులు పేర్కొంటున్నారని అన్నారు. తమ పార్టీ దృష్టిలో సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమేనని స్పష్టం చేశారు.దేశంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు.సభలో ఎస్‌సీసీడబ్ల్యూయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈ. నరేష్, ఉపాధ్యక్షుడు చిలుక శంకర్, ప్రధాన కార్యదర్శి బి. అశోక్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు గుండేటి మల్లేశం, ఉపాధ్యక్షుడు మేరుగు చంద్రయ్య, నాయకులు ఐ. రాజేశం, ఎం. దుర్గయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు బతుకుల రాజన్న, కాసర్ల మల్లేష్, ఎం. కొమురయ్య, కోట వెంకన్న, పోగుల శేఖర్, రామారావు, జనగామ రాజన్న, చంటి బానయ్య, సతీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 17: అక్షరం న్యూస్

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నేరేడుచర్ల మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు గుడుగుంట్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.గౌరవ అధ్యక్షుడిగా రాచకొండ శ్రీనివాసరావు, అధ్యక్షుడిగా గజ్జల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గజవెల్లి వెంకటేశ్వర్లు, తడకమళ్ల పరమేశం, ప్రధాన కార్యదర్శిగా భువనగిరి అంజయ్య, సహాయ కార్యదర్శిగా నీలా రామ్మూర్తి, కోశాధికారిగా గుండా సత్యనారాయణ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మద్ది ఉపేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి బుచ్చయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి రామయ్య, గుండా బిక్షపతి, సీనియర్ సిటిజన్లు గోళ్ల సుధాకర్, కందిబండ శ్రీనివాసరావు, గుంటూరు శీను, ఉప్పల పుల్లయ్య, ఊటుకూరు నటరాజ్, చెరుకు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్లు సాధించిన గాయత్రి కళాశాల విద్యార్థులు.

**అభినందించిన కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్.**




పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 17 / అక్షరం న్యూస్ –:

ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ ఫేస్ టు ద్వారా రాష్ట్రస్థాయిలో పి బాలాజీ 1326 పి సింధు 2889 ర్యాంకులతో ఎంబిబిఎస్ సీట్లు సాధించి పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాల కీర్తి ప్రతిష్టలు ఎగరవేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించారు. రానున్న రోజుల్లో విద్యతోపాటుగా వైద్యరంగంలో ఉత్తమ సేవలు అందించాలని వారు విద్యార్థులను అభినందించారు. గాయత్రి జూనియర్ కళాశాలలో సాధారణమైనటువంటి విద్యార్థులను అత్యున్నతమైనటువంటి వైద్య సేవలు అందించేటువంటి మహోన్నతమైన స్థాయికి తీర్చిదిద్ద గలిగామని తెలియజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మరియు సింధు లు మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు చూపించినటువంటి మెలకువలు మరియు సూచనలు వల్ల ఈరోజు ఎంబిబిఎస్ లో చక్కటి సీట్ సంపాదించమని ఆనందం వ్యక్తం చేశారు ఎంబిబిఎస్ లో ర్యాంక్ సంపాదించినందుకు గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మరియు ప్రిన్సిపాల్ సురేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609